



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229








ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 12 ఎడిటర్ : పాలగోని రాజేష్ సోమవారం 03-02-2025 పేజీలు : 8 వెల : 4-00


## ఆయా దేశాల దిగుమతులపై
# భారీ సుంకాలు

- ప్రతీకార చర్యలకు దిగిన కెనడా ప్రధాని
- అమెరికా దిగుమతులపై 25% సుంకం
- తాము సుంకాలు విధిస్తామన్న మెక్సికో
- డబ్ల్యూటీవోను ఆశ్రయిస్తామన్న చైనా



వాషింగ్టన్, ఫిబ్రవరి 2:సాయి సూర్య

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అన్నంత పనీ చేశారు. ఆయా దేశాల దిగుమతులపై భారీ సుంకాలు విధిస్తామంటూ మొదటి నుంచి చెబుతున్న అగ్రరాజ్య అధినేత.. ఆ హెచ్చరికలను నిజం చేశారు. కెనడా, మెక్సికో దిగుమతులపై 25 శాతం, చైనాపై 10 శాతం సుంకాలు విధించే దస్త్రంపై శనివారం సంతకం చేశారు. దీంతో ప్రపంచ దేశాల మధ్య ట్రేడ్ వార్‌కు తెరలేచింది. దీనికి ప్రతిస్పందనగా కెనడా ప్రతీకార చర్యలకు దిగింది. అమెరికా నుంచి తమదేశానికి వచ్చే 155 బిలియన్ డాలర్ల ఉత్పత్తులపై తాము 25 శాతం సుంకాలు విధించినట్టు, వాటిని అమలు చేస్తున్నట్టు ప్రకటించింది. ప్రపంచంలో రెండు పెద్ద ఆర్థిక వ్యవస్థల మధ్య ఏర్పడిన ఉద్రిక్తతల ప్రభావం మిగిలిన దేశాలకు కూడా వ్యాపిస్తుందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. మరో పెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన భారత్‌పై సైతం రేపో మాపో ఆంక్షలు విధించే అవకాశముందని వారు తెలిపారు.

## రాజకీయాలకు అడ్డాగా
# పోలీస్ కమాండ్ సెంటర్

### సర్కారు సమీక్షలు, రాజకీయ మీటింగులు అందులోనే
### నెలలో మూడ్రోజులు సమీక్షలు, సమావేశాలు
### సచివాలయానికే స్వస్తి చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి?
### వాస్తుభయంతో మార్పులు చేయించినా నో ఎంట్రీ

హైదరాబాద్, ఫిబ్రవరి 2సాయి సూర్య

హైదరాబాద్ నడిబొడ్డున గత ప్రభుత్వ హయాంలో శత్రు దుర్భేధ్యంగా, అత్యాధునిక వసతులతో నిర్మించిన పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ (ఐసీసీసీ) రాజకీయ సమీక్షలకు అడ్డాగా మారిందా? నిన్న మొన్నటి వరకూ కేసీఆర్, సచివాయంపై సూక్తులు చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి వాస్తు భయంతో అటువైపు కన్నెత్తి చూడటంలేదా? కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను.. కాంగ్రెస్ కమాండ్ సెంటర్‌గా మార్చారా? అంటే అవుననే సమాధానాలే వినిపిస్తున్నాయి. నిరుడు మే నెలలో తొలిసారిగా పోలీస్ కమాండ్ సెంటర్‌లోకి అడుగుపెట్టిన సీఎం రేవంత్‌రెడ్డి.. అక్కడ గత ప్రభుత్వం కల్పించిన ఆధునిక వసతులను చూసి ఆశ్చర్యపోయారు. దాని పరిసర ప్రాంతాల్లో పోలీసుల నిఘా, క్షుణ్ణంగా తనిఖీలు, పూర్తి వివరాలు ఉంటేనే అనుమతుల విధానాలను తెలుసుకున్నారు. నాటి నుంచి అక్కడే సమీక్షలు, సమావేశాలు నిర్వహిస్తూ వస్తున్నారు.గత ప్రభుత్వం సదుద్దేశంతో నిర్మించిన ఈ ఐకానిక్ బిల్డింగ్‌లో రాజకీయ సమీక్షలు సైతం చేస్తుండటంతో తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇక్కడ సీఎంకు, హెూంమంత్రికి, ఇతర సంబంధిత శాఖల మంత్రులకు, డీజీపీకి, ఇతర డీజీలకు, నగర కమిషనర్లకు,



మిగతా 2లో

## కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణపైనా చర్చ

- శాసనసభ, మండలి ప్రత్యేక సమావేశం
- దానికి ముందు రాష్ట్ర మంత్రివర్గ భేటీ
- వర్గీకరణపై సబ్ కమిటీకి నేడు కమిషన్ నివేదిక
- బీసీ రిజర్వేషన్లపై బూసాని కమిషన్ నివేదిక కూడా
- వీటిపై మంత్రివర్గ సమావేశంలో చర్చ
- రాష్ట్రంలో తొలుత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు?
- 'స్థానికం'లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో
- తీర్మానం.. చట్టసవరణకు కేంద్రానికి వినతి!
- 11 వరకు పార్లమెంటు సమావేశాలు
- కేంద్రం స్పందించకుంటే పాత రిజర్వేషన్ల మేరకే..
- పార్టీ పరంగా బీసీలకు 42% టికెట్లు ఇచ్చే చాన్స్!




## ముస్లిం బీసీలు జనాభా
# 56.33 శాతం

- బీసీ ముసలం.. బీసీలు 46.25 శాతమే!
- ముస్లిం బీసీలు కలిపితే మొత్తం 56.33 శాతం
- 96.9 శాతం మంది ఇచ్చిన డాటాతో సర్వే పూర్తి
- 16 లక్షల మంది వివరాలు సేకరించలేకపోయాం
- రేపు క్యాబినెట్‌లో చర్చ.. తర్వాత అసెంబ్లీ ముందుకు
- వివరాలను వెల్లడించిన సబ్‌కమిటీ చైర్మన్ ఉత్తమ్

మిగతా 2లో



హైదరాబాద్, ఫిబ్రవరి 2 సాయి సూర్య

: రాష్ట్రంలో బీసీల జనాభా 46.25 శాతమని, 10.08 శాతం ఉన్న ముస్లిం బీసీలను కలుపుకొంటే మొత్తం 56.33 శాతమని రాష్ట్ర ప్రణాళిక శాఖ సర్వే లెక్కతేల్చినట్టు క్యాబినెట్ సబ్ కమిటీ చైర్మన్, సాగునీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు. రాష్ట్ర జనాభా మొత్తంగా 3.70 కోట్ల మంది కాగా, వారిలో 16 లక్షల మంది (3.1శాతం) సర్వేలో పాల్గొనలేదని, మిగతా 3.54 కోట్ల మంది వివరాలను సేకరించినట్టు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో గత నవంబర్‌లో ఇంటింటి సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కుల) నిర్వహించిన విషయం తెలిసిందే. సర్వేకు సంబంధించిన నివేదికను ప్లానింగ్‌శాఖ పుస్తకం రూపంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలోని మం త్రివర్గ ఉపసంఘానికి ఆదివారం అందజేసింది.

## తెలుగు వారంతా
# బీజేపీకే ఓటేయాలి

- ఆప్ పాలనలో అభివృద్ధికి దూరమైన రాజధాని
- పదేళ్లలో కనీసం ప్రజలకు తాగునీరూ ఇవ్వలేదు
- 1995 నాటి హైదరాబాద్‌లా ఇప్పటి ఢిల్లీ ఉంది
- డబుల్ ఇంజన్ సర్కారు ఉండి ఉంటే వాషింగ్టన్, న్యూయార్క్‌ను తలదన్నేలా అభివృద్ధి చెందేది
- ప్యాలెస్‌లు కట్టుకున్నవారిని ఇంటికి పంపించాలి
- ఢిల్లీ ప్రచార సభలో సీఎం చంద్రబాబు పిలుపు
- తెలుగు వారికి తోడుగా ఉంటానని భరోసా



న్యూఢిల్లీ, ఫిబ్రవరి 2సాయి సూర్య

స్వచ్ఛభారత్‌లో దేశం దూసుకుపోతుంటే ఢిల్లీ మాత్రం మురికికూపంగా మారుతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 1995లో హైదరాబాద్ ఎలా ఉండేదో ఆ పరిస్థితి నేడు ఢిల్లీ ఉందన్నారు. ఆదివారం ఢిల్లీలోని షహదారా నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థుల తరపున నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన ప్రసంగించారు. షహదారా ఎమ్మెల్యేగా బీజేపీ అభ్యర్థి సంజయ్ గోయల్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ఆప్ ప్రభుత్వం పదేళ్లు అధికారంలోకి ఉన్నప్పటికీ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు కూడా ఇవ్వలేకపోయిందని విమర్శించారు.

మిగతా 2లో

# ముస్లిం బీసీలు జనాభా 56.33 శాతం

(మొదటి పేజి (తరువాయి)

ఈ సందర్భంగా సర్వే నివేదికపై సబ్‌కమిటీ కో చైర్మన్ దామోదర రాజనర్సింహ, సభ్యులు మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి సీతక్క సచివాలయంలో ఆదివారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ప్లానింగ్‌శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, రాష్ట్ర నోడల్ అధికారి అనుదీప్ దురిశెట్టి, అధికారుల బృందంతో మంత్రివర్గ ఉపసంఘం చర్చించింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సర్వే నివేదిక వివరాలను వెల్లడించారు. 50 రోజుల్లోనే కులగణన పూర్తి చేయడం చరిత్రాత్మకమని చెప్పారు. రాష్ట్రంలో మొత్తంగా 3.70 కోట్ల మంది జనాభా ఉండగా, వారిలో 3,54,77,554 (96.9 శాతం) మందిని సర్వే చేసి వివరాలు సేకరించామని తెలిపారు. 3.1 శాతం కుటుంబాలు తమ వివరాలను వెల్లడించలేదని తెలిపారు. 1.03 లక్షల ఇండ్లు తలుపులు వేసి ఉండడం, 1.68 లక్షల కుటుంబాలు మొదట్లో పాల్గొనడానికి సంకోచించడం, 84,137 ఇండ్లు నివాసేతరంగా ఉండడం వంటి సమస్యలతో మొత్తంగా 16 లక్షల కుటుంబాల వివరాలను సేకరించలేదని వివరించారు.

డాటా ద్వారా సంక్షేమ కార్యక్రమాలను సమర్థంగా అమలు చేసేందుకు వినియోగిస్తామని తెలిపారు. సర్వే నివేదికపై 4న మంత్రివర్గ సమావేశంలో చర్చించి ఆమోదం తీసుకుంటామని, అదే రోజు అసెంబ్లీలో చర్చకు పెడతామని వెల్లడించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఈ సర్వే తెలంగాణ చరిత్రలో ఓ స్వర్ణాధ్యాయమన్నారు. మంత్రి దామోదర రాజ నరసింహ మాట్లాడుతూ సామాజిక న్యాయాన్ని నిర్ధారించడంలో నిబద్ధతతో కూడిన ప్రయత్నమే ఈ సర్వే అని వ్యాఖ్యానించారు. సీతక మాట్లాడుతూ ఇలాంటి సర్వేలు దేశవ్యాప్తంగా నిర్వహించాల్సిన అవసరముందన్నారు.

4న అసెంబ్లీలో చర్చ

సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం 4న ఉదయం 10 గంటలకు కొనసాగనుంది. అదేరోజున ఉదయం 11 గంటలకు అసెంబ్లీ ప్రత్యేక సమావేశం నిర్వహించనున్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలోని క్యాబినెట్ సబ్ కమిటీకి ప్రణాళికా విభాగం సమర్పించిన సమగ్ర ఇంటింటి కులగణన సర్వే నివేదికపై మంత్రివర్గ సమావేశంలో చర్చిస్తారు. నేడు ఎస్సీ ఉప కులాల వర్గీకరణపై డాక్టర్ జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలోని ఏకసభ్య న్యాయకమిషన్ తమ నివేదికను క్యాబినెట్ సబ్ కమిటీకి అందించనున్నది.

# రాజకీయాలకు అడ్డాగా పోలీస్ కమాండ్ సెంటర్

(మొదటి పేజి (తరువాయి)

ఆయా విభాగాల సిబ్బందికి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రత్యేకంగా క్యాబిన్లు సైతం ఉన్నాయి. అక్కడి నుంచే ఇతర ప్రాంతాలకు వెళ్లేందుకు, అత్యవసరమైతే హెలిప్యాడ్ ల్యాండ్ అవడానికి, వెళ్లడానికి వీలు ఉంటుంది. దీంతోపాటు తెలంగాణలోని 60 శాతం సీసీ కెమెరాలను ఇక్కడి నుంచే మానిటర్ చేసే వ్యవస్థ సైతం ఉన్నది. అందుకే సచివాలయంలో సమీక్షలకు స్వస్తి చెప్పి.. సీసీసీలోనే ప్రాధాన్యం ఇస్తున్నట్టు తెలిసింది.

రాజకీయ మీటింగ్‌లకు వేదిక

హైదరాబాద్‌లోని పోలీస్ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను పాలకులు తమ పార్టీ రాజకీయ కార్యకలాపాలకూ వదికగా చేసుకుంటున్నారు. తాజాగా కరీంనగర్-నిజామాబాద్-ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్‌రెడ్డితో ఎన్నికల అంశాలు, ఆయా జిల్లాల్లో రాజకీయ పరిస్థితులపై సీఎం రేవంత్‌రెడ్డి ఇక్కడే చర్చించడం గమనార్హం. సీఎం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కూడా ఉన్నారు. ఇక్కడి నుంచే ఎన్నికల బాధ్యతను ముగ్గురు మంత్రులకు అప్పగించినట్టు స్వయంగా మీడియాతో చెప్పారు. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ఆతిథ్యంలో జరిగిన కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీటింగ్‌పైనా ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే సీఎం రేవంత్‌రెడ్డి సహచర మంత్రులతో సమీక్షించినట్టు విశ్వసనీయ సమాచారం. ఎమ్మెల్యేల తిరుగుబాటు, అసమ్మతి రాగాలపై ముఖ్యమంత్రి సీరియస్‌గా చర్చించినట్టు తెలిసింది. వారితోపాటు పార్టీ రమైన ఇతర అంశాలు, ముఖ్యంగా 'కమీషన్' ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రుల తీరుపై సీసీసీలోనే సమీక్షించినట్టు తెలిసింది.

నెలకు కనీసం మూడుసార్లు

సీఎం రేవంత్‌రెడ్డి నెలలో కనీసం మూడుసార్లు ఈ పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లోనే మంత్రులు, వివిధ శాఖల అధికారులతో సమీక్షలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే వాస్తు భయంతో సచివాలయ ప్రధాన ద్వారం, తన క్యాబిన్‌లో మార్పులు చేపట్టిన సీఎం.. సచివాలయానికి దూరంగా ఉండటంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. ఇదే విషయంపై కొందరు ఉన్నతాధికాం ులను ఓ విచిత్రమైన సమాధానం ఇవ్వడం గమనార్హం. సచివాలయంలో నిర్వహించే సమీక్షలు, ఇతర సమావేశాల వివరాలు క్షణాల్లో బయటకు పొక్కుతున్నా యని, పోలీసు కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో నిర్వహి ంచే సమీక్షలు అత్యంత రహ్యంగా ఉంటు న్నాయని, అందుకే సీఎం ఇక్కడి సమీక్షలకు ప్రాధాన్యం ఇస్తున్నారని సెలవిచ్చారు. దీంతో ప్రభుత్వ అంశాలైనా, పార్టీ అంశాలైనా ఐసీసీసీ సురక్షిత ప్రాంతమని పోలీస్ పహారా నడుమ సీఎం రేవంత్‌రెడ్డి సమీక్షలు చేపడుతున్నారని అంటున్నారు.

## కులగణన సర్వే, ఎస్సీ వర్గీకరణపైనా చర్చ



హైదరాబాద్, ఫిబ్రవరి 2 : స్థానిక ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై చర్చించేందుకు అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అవుతోంది. మంగళవారం శాసనసభ, మండలి ప్రత్యేక భేటీ జరగనుంది. దానికి ముందు ఉదయం 10 గంటలకు సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మంత్రివర్గం సమావేశమై అజెండాను ఖరారు చేయనుంది. సమగ్ర ఇంటింటి సర్వే పేరిట కులాల వారీగా ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులపై సర్వే నిర్వహించిన ప్రణాళికా విభాగం.. సంబంధిత నివేదికను ఆదివారం ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సారథ్యంలోని మంత్రివర్గ ఉపసంఘానికి సమర్పించింది. అలాగే ఎస్సీ ఉపకులాల వర్గీకరణపై జస్టిస్ షమీమ్ అక్తర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన ఏకసభ్య న్యాయ కమిషన్ కూడా ఉత్తమ్ నేతృత్వంలోని మంత్రివర్గ ఉప సంఘానికి సోమవారం నివేదిక ఇవ్వనుంది. మరోవైపు స్థానిక ఎన్నికల్లో బీసీ కోటాపై విశ్రాంత అధికారి బూసాని వెంకటేశ్వరరావు నేతృత్వంలో ఏర్పాటైన కమిషన్ కూడా ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనుంది. ఈ క్రమంలో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన జరగనున్న మంత్రివర్గ సమావేశంలో సమగ్ర ఇంటింటి కులగణన సర్వే, స్థానిక ఎన్నికల్లో బీసీ కోటా, ఎస్సీ వర్గీకరణ నివేదికలపై సమీక్షించనున్నారు.అనంతరం ఈ అంశాలపై చర్చించేందుకు అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అవుతుంది. ఉదయం 11 గంటలకు ప్రారంభమవనున్న సమావేశం.. ఈ అంశాలపై చర్చ ముగిసే వరకూ కొనసాగనుంది. బీసీ కేటగిరీ ముస్లింలతో కలుపుకొని రాష్ట్రంలో బీసీ జనాభా 56.33 శాతం మేరకు ఉన్నట్లు సమగ్ర కులగణన సర్వే తేల్చింది. ఈ వివరాల ఆధారంగానే బూసాని వెంకటేశ్వరరావు కమిషన్.. స్థానిక ఎన్నికల్లో బీసీ కోటాపై నివేదిక ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

# ఆయా దేశాల దిగుమతులపై భారీ సుంకాలు

(మొదటి పేజి (తరువాయి)

అమెరికా చర్యపై చైనా డబ్ల్యూటీవోను ఆశ్రయించినా, ప్రతీకార చర్యలకు దిగినా ప్రపంచవ్యాప్తంగా వాణిజ్యపరంగా పలు అంతరాయాలు ఏర్పడతాయని అంటున్నారు. పైగా దీని కారణంగా అమెరికా వృద్ధి తగ్గుతుందని, మిగిలిన దేశాల్లో ఆర్థిక సంక్షోభం ఏర్పడుతుందని అవి హెచ్చరిస్తున్నాయి.

### వలసలు, డ్రగ్స్‌కు అడ్డుకట్ట వేసేందుకే..

ఎన్నికల ప్రచారం సందర్భంగా ట్రంప్ తాను చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకున్నారు. అక్రమ వలసదారులు, డ్రగ్స్‌ను అరికట్టడానికే తానీ చర్య తీసుకున్నట్టు తాజాగా ఆయన ట్రూత్ సోషల్ పోస్ట్‌లో వెల్లడించారు. 'మెక్సికో, కెనడా(కెనడియన్ ఎనర్జీపై 10 శాతం) దేశాల దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నా. అలాగే చైనా నుంచి అదనంగా 10 శాతం వసూలు చేస్తా. ఇంటర్నేషనల్ ఎమర్జెన్సీ ఎకనమిక్ పవర్స్ చట్టం (ఐఈఈపీఏ) ప్రకారం దీనిని అమలు చేస్తున్నా. ఎందుకంటే అక్రమ వలసదారులు, ప్రమాదకరమైన మాదకద్రవ్యాలు మా పౌరుల ప్రాణాలను తీస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడిగా వాటిని అరికట్టి, వారందరి రక్షణ చూడటం నా బాధ్యత. సరిహద్దులు, ఇతర మార్గాల నుంచి వెల్లువలా అమెరికాలోకి వస్తున్న అక్రమ వలసదారులను అడ్డుకుంటానని ఎన్నికల ప్రచారంలోనే హామీ ఇచ్చా. అందుకే అమెరికా పౌరులు అధికులు నాకు ఓటేసి పట్టం కట్టారు' అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ సుంకాలు అమలుచేయడానికి ట్రంప్ ఆర్థిక అత్యవసర స్థితిని ప్రకటించారు. ఈ సుంకాల అమలు మంగళవారం నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు.

### కెనడా ప్రతీకార చర్యలు

కెనడా దిగుమతులపై ట్రంప్ విధించిన సుంకాలపై కెనడా కూడా తీవ్రంగానే స్పందించింది. '155 బిలియన్ కెనడియన్ డాలర్ల అమెరికా దిగుమతులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నాం. వాషింగ్టన్ చర్యలకు ఇది మా ప్రతిస్పందన. ఇందులో 35 బిలియన్ డాలర్ల వస్తువులపై సుంకాలు మంగళవారం నుంచే అమల్లోకి వస్తాయి. మిగిలినవి 21 రోజుల తర్వాత అమలవుతాయి' అని కెనడా ప్రధాని ట్రూడో ప్రకటించారు.

### మండిపడ్డ మెక్సికో

తమపై 25 శాతం దిగుమతి సుంకాలు విధించడం పట్ల మెక్సికో మండిపడింది. అమెరికా చర్యకు ప్రతీకార చర్యకు దిగాలని ఆ దేశ అధ్యక్షురాలు క్లాడియా షీన్‌బామ్ పార్డో ఆదేశించారు. అమెరికా వాణిజ్య చర్యలపై తమ వద్ద ప్లాన్ ఏ, ప్లాన్ బీ, ప్లాన్ సీ సహా పలు ప్రణాళికలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. క్రిమినల్ సంస్థలతో మెక్సికో ప్రభుత్వానికి సంబంధాలు ఉన్నాయని అమెరికా చేస్తున్న ఆరోపణలను ఆమె తీవ్రంగా ఖండించారు. అత్యంత శక్తివంతమైన సింథటిక్ ఓపియాయిడ్ అయిన ఫెంటానిల్ వినియోగంపై మెక్సికో అధ్యక్షురాలు అమెరికా ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. గత నాలుగు నెలలుగా తమ దేశంలో 40 టన్నుల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకోగా అందులో 20 మిలియన్‌ల ఫెంటానిల్ డోస్‌లు ఉన్నాయన్నారు. 10 వేల మందిని అరెస్ట్ చేశామని చెప్పారు. అమెరికాకు నిజంగానే ఫెంటానిల్ వినియోగాన్ని అరికట్టాలన్న చిత్తశుద్ధి ఉంటే వారి దేశంలోని వీధుల్లో సైతం అమ్ముతున్న మాదక ద్రవ్యాలను నిరోధించాలని అన్నారు.

### చైనా ఆగ్రహం

ట్రంప్ విధించిన సుంకాలపై ఆగ్రహం వ్యక్తం చేసిన చైనా తాము కూడా ప్రతీకార చర్యలకు దిగుతామని ఆ దేశ ఆర్థిక, వాణిజ్య మంత్రిత్వ శాఖ హెచ్చరించింది. ఇది కచ్చితంగా ప్రపంచ వాణిజ్య ఒప్పందాలను ఉల్లంఘించడమేనని, తమ హక్కుల రక్షణ, ప్రయోజనాలను కాపాడుకునేందుకు ఈ సమస్యను వరల్డ్ ట్రేడ్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూటీవో) దృష్టికి తీసుకువస్తామని తెలిపింది. అయితే ఈ వాణిజ్య యుద్ధాన్ని ఆపడానికి తామెప్పుడూ సిద్ధమేనని ప్రకటించింది. అమెరికా ఆరోపిస్తున్న విధంగా ఫింటానిల్ డ్రగ్ సంక్షోభం అమెరికాకు సంబంధిం చినదని, అది ఆ దేశ సమస్యని పేర్కొంది. సుంకాల పేరుతో బెదిరింపులకు పాల్పడే కన్నా అమెరికా తన తప్పుడు విధానాలను సవరించుకోవాలని చైనా హితవు పలికింది.

# తెలుగు వారంతా బీజేపీకే ఓటేయాలి

(మొదటి పేజి (తరువాయి)

ఢిల్లీ అభివృద్ధి బాట పట్టాలన్నా, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడాలన్నా బీజేపీని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటు అవసరాన్ని ఇంటింటికీ వెళ్లి వివరించాల్సిన బాధ్యత తెలుగు తమ్ముళ్లు, చెలెళ్లపై ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ దేశాన్ని నాశనం చేసిందని, కేజ్రీవాల్ ఢిల్లీని భ్రష్టుపట్టించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీలో బీజేపీ గెలుపు దేశ చరిత్రకు ఒక మలుపు అన్నారు. అధికారం కోసం కాదు... ప్రజాసేవ కోసం రాజకీయాలు చేయాలని అన్నారు. ఆయారాం, గయారాంలు కాదు.. సుస్థిర పాలన అందించాలని, ప్యాలెసలు కట్టుకునేవారిని కాదు... ప్రజలకు చిత్తశుద్ధితో సేవచేసేవారిని ఎన్నుకోవాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.'దేశ రాజధాని అయిన ఢిల్లీ సమస్యల వలయంలో చిక్కుకుపోయి అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. ఒక్కప్పుడు బిహార్ నుంచి ఇక్కడికి ఉపాధికి వచ్చేవారు. కానీ ఇప్పుడు ఇక్కడి పాలకుల తీరుతో యువత ఉద్యోగాల కోసం బెంగళూరు, హైదరాబాద్ వెళు న్నారు.ఆప్ పాలనలో అభివృద్ధి లేదు, రోడ్లు లేవు, మౌలిక సదుపాయలు లేవు. గాలి కాలుష్యం తట్టుకోలేనంతగా ఉంది. డబుల్ ఇంజన్ సర్కారు వచ్చి ఉంటే వాషింగ్టన్, న్యూయార్క్‌ను ఢిల్లీ తలదన్నేది. బీజేపీని గెలిపిస్తే సంక్షేమం, అభివృద్ధి రెండూ ప్రజలకు అందుతాయి' అని చంద్రబాబు పేర్కొన్నారు.


### ఏడు నెలల్లో 7 లక్షల కోట్లు తెచ్చాం

'ఏపీలో టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పోటీచేస్తే ప్రత్యర్థి పార్టీ గల్లంతైంది. డిపాజిట్లు కూడా తెచ్చుకోలేకపోయింది. ఏడు నెలల్లోనే రాష్ట్రానికి రూ.7లక్షల కోట్లు పెట్టుబడులు తీసుకొచ్చాం. డబుల్ ఇంజన్ సర్కారుతోనే ఇది సాధ్యమైంది. రుషికొండ ప్యాలెస్ కట్టిన జగన్ ఆ ప్యాలెసలోకి ప్రవేశించేలోపే ఇంటికి వెళ్లారు. ఢిల్లీలో కూడా కేజ్రీవాల్ బ్రహ్మాండమైన శీష్ మహల్ కట్టారు. ఆ మహల్‌లోకి ప్రవేశించడానికి ముందే మీరు చిత్తుగా ఓడించాలి. తెలుగు వారు ఎక్కడున్నా ఒక్కటిగా ఉండాలి. మీకు అండగా, తోడుగా నేనుంటా' అని చంద్రబాబు భరోసా ఇచ్చారు. 'పెట్టుబడుల కోసం ఇటీవల దావోస్ వెళ్లినప్పుడు 650 మంది అక్కడ ఉన్నారు. ఏఐ, గ్రీన్ ఎనర్జీని ప్రధాని మోదీ ప్రమోట్ చేస్తున్నారు. 1995లో ఐటీ గురించి మాట్లాడాను... ఇప్పుడు ఏఐ గురించి మాట్లాడుతున్నాను. వికసిత్ భారత్‌లో భాగంగా 2047 కల్లా దేశం నెంబర్ వన్ అవుతుంది. భారతీయులు శక్తిమంతమైన జాతిగా మారతారు" అని చంద్రబాబు తెలిపారు. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్ మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధి గురించి సీఎం చంద్రబాబు నిరంతరం ఆలోచిస్తారని కొనియాడారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు, దగ్గుమళ్ల ప్రసాదరావు, బస్తీపాటి నాగరాజు, వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కృష్ణప్రసాద్, బైరెడ్డి శబరి, జీఎం హరీష్, బాలశౌరి, ఉదయ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### హస్తినలో తెలుగు నేతల ప్రచారం

ఢిల్లీ పీఠాన్ని కైవసం చేసుకోడానికి బీజేపీ అన్ని అస్త్రాలను ప్రయోగిస్తోంది. ఇప్పటికే మూడుసార్లు అధికారాన్ని చేజిక్కిచ్చుకున్న ఆమ్ ఆద్మీ పార్టీపై విజయం సాధించడానికి ప్రయత్నాలు ముమ్మరం చేసింది. అందులో భాగంగా తెలుగు ఓట్లపై ప్రత్యేక దృష్టి సారించింది. ఢిల్లీలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రజలు దాదాపు 8లక్షల మంది ఉన్నారు. వీరిలో సుమారు 3లక్షల మంది వరకు ఓటర్లు ఉండొచ్చని అంచనా. ఈ నేపథ్యంలో బీజేపీ, ఆప్, కాంగ్రెస్ పార్టీలు తెలుగు ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డాయి. ఎన్డీఏ కూటమి భాగస్వామ్య పక్షమైన బీజేపీని గెలిపించాలని కోరుతూ టీడీపీ జోరుగా ప్రచారం చేస్తోంది. సోమవారంతో ఎన్నికల ప్రచారానికి తెరపడనున్న నేపథ్యంలో ఆదివారం రాత్రి తెలుగు సంఘాల ప్రతినిధులతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఢిల్లీలో తెలుగు సంఘాల అభివృద్ధికి కృషి చేయాలని చంద్రబాబుకు ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత రాత్రి 8.15 గంటలకు ఢిల్లీలోని సహద్రలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అలాగే, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ప్రచారం నిర్వహించారు. త్రినగర్ అసెంబ్లీ అభ్యర్థి తిలక్‌రామ్ గుప్తా తరఫున పెమ్మసాని సతీమణి శ్రీ రత్న, ఆయన కుమార్తె ప్రచారంలో పాల్గొన్నారు.


# స్థానిక ఎన్నికల్లో.. బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలి



పంజాగుట్ట, ఫిబ్రవరి 2 రాష్ట్ర ప్రభుత్వానికి బీసీల సంక్షేమం పట్ల చిత్తశుద్ధి ఉంటే కామారెడ్డి బీసీ డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక, వివిధ సంఘాలు, పార్టీల నాయకులు డిమాండ్ చేశారు. బీసీ కుల సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లాడారు. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపించి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు మొండి చేయి చూపితే ప్రభుత్వం భారీ మూల్యం చెల్లించుకుంటుందని హెచ్చరించారు. అవసరమైతే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేసి, వాదనలు వినిపించాలని కోరారు. 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామని బీసీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. నామినేటెడ్, రాజకీయ పార్టీల పదవుల్లో 50 శాతం బీసీలకు ఇవ్వాలని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు కాటం నరసింహ యాదవ్ డిమాండ్ చేశారు

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
సోమవారం 03
ఫిబ్రవరి 2025

## నవ దంపతులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసిసభ్యులు పిఎసిఎస్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి



కొండమల్లేపల్లి మండలం సాయి సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి 2 చింతకుంట్ల గ్రామానికి చెందిన జెట్టామోని ఇదయ్య యాదవ్ గార్ల పుత్రిక వివాహ మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు చిలుకమర్రి లోని ప్రేమ్ గార్డెన్ లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని,నవ దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి సభ్యులు %డ% పిఎసిఎస్ చెర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి మరియు పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## నూతనంగా ఏర్పడినటువంటి ఉమ్మడి పీఏ పల్లి మండలం గుడిపల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీలు



గుడిపల్లి మండలం సాయి సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి2
గుడిపల్లి మండలం గణపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ వేయడం జరిగింది ముఖ్య అతిథులుగా దేవరకొండ నియోజకవర్గ ఇన్చార్జి మార్పాక గోపాల్ గారు జిల్లా సీనియర్ నాయకులు ఏలేటి నరసింహ గుడిపల్లి పీఏ పల్లి ఉమ్మడి మండల అధ్యక్షులు పోలే మహేందర్ గారి ఆధ్వర్యంలో ఎర్ర మధు గ్రామ శాఖ అధ్యక్షులుగా మాతంగి కృష్ణయ్య ప్రధాన కార్యదర్శిగా ఉపాధ్యక్షులుగా మైన వెంకటయ్య గారు నియమించడం జరిగింది. వివేకగ్రీవంగా అదేవిధంగా ఈరోజు సాయంత్రం 6 గంటలకు పోల్కంపల్లి గ్రామంలో మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు గ్రహీత ఆదేశాల మేరకు గ్రామాలలో బూత్ కమిటీలు గ్రామ శాఖ అధ్యక్షులు ఇన్చార్జిలుగా వ్యవహరించడానికి ముఖ్య అతిథులుగా దేవరకొండ నియోజకవర్గం మారుపాక గోపాల్ గుడిపల్లి మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు పూల మహేందర్ జిల్లా సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ ఎల్లేటి నరసింహ గారు గ్రామ శాఖ కార్యకర్తలు సీనియర్ నాయకులు నాయకులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు మాట్లాడారు

## జై సేవాలల్ రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని ప్రారంభించినా ఎమ్మెల్యే..!




షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 2): యువత ఎవరి మీద ఆధారపడకుండా స్వయం శక్తితో జీవనోపాధి ఏర్పాటు చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఫరూక్ నగర్ మండల పరిధిలోని గంట్లవెల్లి గ్రామ శివారులో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి గంట్లవెల్లి సుమన్ ఏర్పాటు చేసిన రియల్ ఎస్టేట్ కార్యాలయాన్ని షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ఆదివారం ప్రారంభించారు. వారు మాట్లాడుతూ..యువత ఎవరి మీద ఆధారపడకుండా సొంతగా జీవనోపాధి కల్పించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ కాంగ్రెస్ నేతలు మంగులల్ నాయక్ షాద్ నగర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుండ్రాతి బాలరాజు గౌడ్ గద్దం శ్రీనివాస్ యాదవ్, కొమ్ము కృష్ణ, చల్ల శ్రీకాంత్ రెడ్డి, రాయికల్ శ్రీనివాస్ వెంకట్ రాంరెడ్డి దేవగిరి నవీన్, జర్నలిస్ట్, షాద్ నగర్ గ్రంధాలయ కమిటీ ఆర్గనైజర్, మీడియా ఇంచార్జ్ సాయి సూర్య పత్రిక ఇంచార్జ్ దర్శన్ గౌడ్, డెక్కన్ న్యూస్ 9 టీవీ రిపోర్టర్ షేకిల్, ఏ పి టి ఎస్ న్యూస్ రిపోర్టర్ మహమ్మద్ రియాజ్, తిరుపతి గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

# కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్ర బడ్జెట్

### సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు.



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 2కార్పొరేట్ల ప్రయోజనాల కోసమే కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని సిపిఎం మండల కార్యదర్శి బుగ్గ రాములు అన్నారు. శనివారం పార్లమెంట్లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ పై ఆదివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం సాగర్ రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు మాట్లాడుతూ కేంద్రం 2025-26 సంవత్సరానికి ప్రవేశపెట్టి 50,65,345/- కోట్ల బడ్జెట్లో బడా కార్పొరేట్ల ప్రయోజనాలను కాపాడే బడ్జెట్ తప్ప సామాన్య ప్రజలకు లబ్ధి కల్పించే విధంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భారత భీమారంగంలో 100 శాతం విదేశీ పెట్టుబడులు అనుమతిస్తూ దేశభీమ సంస్థల ఉనికిని ప్రమాదంలో పడేసే విధంగా ఉందన్నారు. విద్య, వైద్యానికి 3శాతం నిధులు కేటాయించడం సరైనది కాదు. వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టి కార్పొరేట్లకు కట్టబెట్టడం కోసమే నిధుల కోత విధించారు. వ్యవసాయ ఎరువులపై సబ్సిడీలో కోత విధించడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నో ఏళ్ల నుంచి మధ్యతరగతి ప్రజలు, ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నట్టు 12 లక్షల వరకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇచ్చిన ద్రవ్యోల్బణం, పెరిగిన ధరలతో పోలిస్తే ఇది తక్కువేనన్నారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు నిధుల కేటాయింపు లేదు. ఉత్తర ప్రదేశ్, బీహార్, ఢిల్లీ ఎన్నికలలో లబ్ధి పొందడానికి ఈ బడ్జెట్ ను పెట్టారు. తెలంగాణలో ఇద్దరు కేంద్ర మంత్రులు, 8 మంది పార్లమెంటు సభ్యులు ఉన్నా తెలంగాణకు నిధులు తీసుకురాని అసమర్థులన్నారు. వెంటనే తెలంగాణకు బడ్జెట్ కేటాయించి అభివృద్ధికి సహకరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, మండల నాయకులు తులసిగారి నర్సింహ్మా, పురుషోత్తం, వీరేశం, స్వప్న, యాదగిరి, వంశీ, తరంగ్, చరణ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతి యువకులకు సువర్ణ అవకాశం



### ప్రజా సేవకుడు పల్లె గోపాల్ గౌడ్.

ఆదిభట్ల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 2 నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ జాబ్ మేళా సువర్ణ అవకాశం కల్పిస్తుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజా సేవకుడు పల్లె గోపాల్ గౌడ్ అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలో దాదాపు 200 పైగా యువతి,యువకులు జాబ్ మేళా కు హాజరయ్యారు. కొంగరకలాం లోని కలెక్టర్ కార్యాలయం సమీపంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ చేస్తున్న ఫాక్స్ కాన్ కంపెనీలో పదవ తరగతి ఆపై చదివిన ప్రతి ఒక్క యువతీ ,యువకులకు ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. నియోజవర్గంలో నిరుద్యోగ సమస్యను తీర్చేందుకు ఫాక్స్ కాన్ కంపెనీ యాజమాన్యంను కోరగా వెంటనే స్పదించి ఇలాంటి జాబ్ మేళాకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని పల్లె గోపాల్ గౌడ్ అన్నారు.దాదాపు ఈ కంపెనీలో ఇంకా పదివేలకు పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ప్రతి ఒక్క నిరుద్యోగి వచ్చి ఇంటర్వ్యూలో పాల్గొని ఉద్యోగం సాధించాలని కోరారు.ఈ జాబ్ మేళా ఇంకా కొనసాగుతూనే ఉంటుందని మండల వారిగా జాబ్ మేళా లు కొనసాగుతాయని అన్నారు.ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మొదటి ప్రాధాన్యత ఉంటుందని జీతంతో పాటు భోజనం, ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం అదనంగా ఉందని ఇలాంటి ఉన్న కంపని మన ప్రాంతానికి రావడం మా ప్రాంత యువతీ యువకుల అదృష్టమని ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్న పాక్స్ ఖాన్ కంపని యజమాన్యంకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఆర్ సిబ్బంది శ్రీకాంత్, వినయ్, సందీప్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా షరీఫ్ దాహెబ్ అలీ ఉర్సు ఉత్సవాలు

### ఉర్సు ఉత్సవాల్లో చలివేంద్రం ఏర్పాటు చేసిన ఎం నరసింహ్మా.

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 2 చింతపల్లి మండలం వింజమూరు గ్రామం లో శనివారం రాత్రి దాహెబ్ అలీ షరీఫ్ ఉర్సు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ ఉత్సవాలు వింజమూరు ఊళ్ళో నుండి సాంప్రదాయ ప్రకారం గంధం కలశం, చాదర్ ను మేళ తాళాలు, విన్యాసాలతో దర్గా వద్దకు చేర్చారు. అనంతరం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన మత గురువులు గంధం సమర్పించి ఫతేహా ఇచ్చి ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు. ఈ ఉర్సు ఉత్సవానికి మండలంతోపాటు వివిధ ప్రాంతాల నుండి భక్తులు వచ్చి దర్గాను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా భక్తులకు మంచినీటి సౌకర్యార్థం ఉచితంగా చలివేంద్రం ఏర్పాటుచేసిన మిడిదొడ్డి నరసింహ్మా. ఉరుసు నిర్వాహకులు వచ్చిన భక్తులకు తగిన మౌలిక వసతులు ఏర్పాటు చేశారు. భక్తులు కందూర్లు, మొక్కలు దాహెబ్ అలీ దర్గాకు చెల్లించుకున్నారు. చలివేంద్రం




ప్రారంభించిన వారిలో బి.లింగస్వామి, టి. మహేష్, ఎం శివ, ఎం.శివకుమార్ ఉన్నారు.

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 2శాసనమండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆయన స్వగృహానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాస భాస్కర్, నర్సిరెడ్డి, రత్నాల వేణు తదితరులు.




## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొండమల్లేపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి డాక్టర్



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి 2. తెలంగాణ శాసనమండలి గుత్త సుఖేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కొండమల్లేపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమన్ రెడ్డి డాక్టర్ కలిసి శాలువా తో సన్మానించడం జరిగింది వారితో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కలవడం జరిగింది

## తెలంగాణ శాసన మండలి గుత్త సుఖేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్



కొండమల్లేపల్లి సాయి సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి 2 తెలంగాణ శాసన మండలి చైర్మన్ శ్రీ. గుత్తా సుఖేందర్ రెడ్డి గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నేడు వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన దేవరకొండ శాసన సభ్యులు శ్రీ. నేనావత్ బాలునాయక్ గారు.

## మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు గ్రహీతకు శుభాకాంక్షలు

- ఉపాధ్యాయుడు తొట్ట యాదయ్య,

-కండక్టర్ జిల్లా జంగయ్య, బాల్ రాజ్



యాచారం సూర్య న్యూస్ (ఫిబ్రవరి 02):. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పద్మశ్రీ అవార్డు గ్రహీతకు ఉపాధ్యాయులు తొట్ట యాదయ్య, కండక్టర్ జిల్లా జంగయ్య, పొట్ట బాలరాజు ఇబ్రహీంపట్నం జేఏసీ కన్వీనర్ బోసు పల్లి ప్రతాప్ ఆధ్వర్యంలో పుష్ప గుచ్చంతో శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం అనంతరం... ఏబిసిడి వర్గీకరణకు కృషి చేస్తున్న ఉద్యమ నాయకునికి కృతజ్ఞతలు తెలిపారు. అంతిమ దశలో వర్గీకరణకు సంపూర్ణ మద్దతుగా ఉంటామని మందకృష్ణ మాదిగ తో ఉద్యోగస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య తెలుగు దిన పత్రిక
సోమవారం 03 ఫిబ్రవరి 2025

# రాజీనామాల పర్వం ఉట్టి మాటే..!

- మాజీ మండలాధ్యక్షునికి వీడుకోలు
- నూతనంగా ఎన్నికైన అధ్యక్షురాలు కు సన్మాన సభ
- రాష్ట్ర బి జె పి పార్టీకి ధన్యవాదాలు:మాజీ మండల అధ్యక్షులు రొల్లు రఘురాం గౌడ్
- బిజెపి నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలిపిన నూతనంగా ఎన్నికైన రాధిక





షాద్ నగర్, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (ఫిబ్రవరి 2): కేశంపేట్ మండల అధ్యక్ష పదవి ఏదో కుట్రపూరితంగా జరిగిందని కొంతమంది మాట్లాడుతున్నారు. మండల అధ్యక్ష పదవి బాధ్యతలు ఇవ్వకపోతే రాజీనామా చేస్తాం అంటూ పార్టీ కి చెడ్డ పేరు వచ్చే విధంగా కుట్రలు చెస్తున్నారు. అని బిజెపి మాజీ అధ్యక్షులు రఘురాంలు గౌడ్ కేశంపేట్ శారదా గార్డెన్ లో ఆదివారం ఏర్పాటుచేసిన మాజీ అధ్యక్షునికి వీడ్కోలు సన్మాన సభ ,కొత్తగాఎన్నికైన అధ్యక్షురాలుకు అభినందన సభ మరియు ప్రెస్ మీట్ సమావేశం లో అన్నారు. వారు మాట్లాడుతూ..

అసలు బూత్ కమిటీలు మేము పూర్తి చేసినాము అనడమే ఒక కుట్ర. బూతుల లో స్థానికంగా ఉన్న సీనియర్ నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు, మాజీ బూత్ అధ్యక్షులు, వీళ్ళు ఎవరికీ సమాచారం కూడా లేకుండా హడావిడిగా వెళ్లి కొన్ని పేర్లు రాసి వీళ్ళే బూత్ అధ్యక్షులని ఓటేసినారు అని మాకు ఎక్కువ ఓట్లు వచ్చినాయి అని చెప్పుకోవడంలోనే కుట్ర ఉంది. అని అన్నారు. రాజీనామా చేసినం అనే వ్యక్తుల పేర్లు కూడా రాయడానికి భయపడ్డ వారు పేర్లు రాస్తే నిజాలు బయట పడతాయని రాయలేదు అని తెలిపారు. రాజీనామా చేసిన వారిలో చాలా మంది బిజేపి నాయకులు కాదు. ప్రజాదరణలేని ఇద్దరు నాయకులని తెలిపారు. వనం ఝాన్సీ రాణి చనిపోయిన తర్వాత పార్టీని నడిపించడంలో భాజపా కార్యవర్గ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీవర్ధన్ రెడ్డి అన్ని రోజులు పార్టీకి సేవ చేసిన టికెట్టు ఇవ్వలేదని పార్టీ మారలేదు. మాట్లాడితే మేం కష్టపడ్డం అని మాట్లాడతారు. మరి పార్టీలో ఉండి ఎమ్మెల్యే ఎంపీ ఎలక్షన్ లో కష్టపడ్డ పార్టీ కార్యకర్తలు మీకు ఎట్ల కనిపిస్తున్నారు. ఇప్పటికీ రెండు సార్లు రాజీనామా చేసిన వాళ్లు కూడా కుట్రల గురించి మా మీద మాట్లాడుతున్నారు. ప్రజాదరణ లేని నాయకులంటున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆనాడు గడ్డు పరిస్థితుల్లో పార్టీ ఉన్నప్పుడు పార్టీని భుజాన మోసిన శ్రీ వర్ధన్ రెడ్డి సీనియర్ నాయకులు కార్యకర్తలు అందరూ కలిసి పార్టీని నిలబెడితే ఇప్పుడు మేము వస్తేనే బలం పెరిగిందని మాటకి ముందు రాజీనామా చేయడం ఎంతవరకు నిజం అని అన్నారు. పార్టీ బడుగు బలహీన వర్గాలకు చెందిన ఒక కార్యకర్తకు ఎమ్మెల్యే టికెట్ ఇస్తే పట్టుమని గంట సేపు కూడా పార్టీ లో ఉండకుండా రాజీనామా చేశారు. అల్వాల ఎంపీటీసీ పరిధిలో ఓట్ల గురించి వీళ్లు మాట్లాడుతున్నారు.

ముందు మీ దగ్గర ఎన్ని వచ్చినాయో చూసుకోండి. ఎంపీ ఎలక్షన్ లో పది రోజుల ముందు పార్టీలో చేరి పొద్దున లేస్తే ఇతర మండలాలు తిరుగుతూ సొంత ఊర్లలో ప్రచారం చేయని వారు కూడా మూడుసార్లు ఇంటింటి ప్రచారం నిర్వహించిన కార్యకర్తలను హేళన చేసి మాట్లాడుతున్నారు. అది మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం ఒక మహిళకు అవకాశం వస్తే స్వాగతించాల్సింది పోయి అడ్డంకులు సృష్టించి ఆమెకు అర్హత లేదని అంటారా.. ఆమె అల్వాల గ్రామ పంచాయతీ వార్డు మెంబర్, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా, జిల్లా కార్యవర్గ సభ్యురాలిగా, ఎంపీ ఎమ్మెల్యే ఎలక్షన్ లకు పూర్తి సమయం ఇచ్చి డికె అరుణమ్మ వెంట నియోజకవర్గంలో ప్రచారం చేసిన వ్యక్తి. మహిళ అయినంత మాత్రాన చిన్న చూపు చూడడం తగదు.

రాజీనామా చేసిన మిత్రులకు ఒకటే విజ్ఞప్తి పార్టీ అందరికీ అవకాశాలు ఇస్తుంది. రాజీనామా పత్రం పట్టుకుంటే కాదు. అయినా ఒక్కసారి చేస్తే విలువ మాటి మాటికి రాజీనామా పత్రం జేబులో పెట్టుకుని తిరుగుతే ఎట్లా, బిజేపి అంటేనే అభివృద్ధి కోసం దేశ భవిష్యత్ కోసం ప్రతినిత్యం పనిచేస్తున్న పార్టీ కార్యకర్తలు ఆలోచించాలి, అని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన మండల పార్టీ అధ్యక్షురాలు రొల్లు రాధిక, కు నాయకులు ఘనంగా సన్మానం చేశారు. మరియు మాజీ మండల అధ్యక్షుడు రఘురాంలు గౌడ్ కు వీడుకోలు సన్మానం కార్యకర్తల నాయకుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోటే శ్రీనివాస్, లెంక పోతుల మధుసూదన్ గౌడ్, కాణం ఉదయ్ గౌడ్, మున్నూరు యుగేందర్, రావుల శ్రీనివాస్,కంచుకోట నర్సింలు పాలాది శ్రీనివాస్,మరియు సీనియర్ నాయకులు, శక్తి కేంద్ర ఇంచార్జులు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, తట్టెపల్లి శాంభవి, సరిత, శ్రీలత, పాల్గొన్నారు.

# శ్రీశ్రీశ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాలు, ధ్వజస్తంభ ప్రతిష్టాపన



మంచాల, సూర్యటుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 2
శ్రీశ్రీశ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణమహోత్సవం, ధ్వజస్తంభ ప్రతిష్టాపన బ్రహ్మోత్సవాలు మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఈనెల 9 వ తేదీనుండి14 వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ పాలకవర్గం, ఆలయ పూజారులు, మాజీ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆదివారం నాడు గోడపత్రికను ఆవిష్కరించారు. జరగబోయే కార్యక్రమాల వివరాలు ఆలయ పూజారులు తెలియ చేశారు.
తేది 09-02-2025 శుద్ధ ద్వారకి ఆదివారము రోజున ఉ? 7-00 గం?లకు కలశస్థావన అంకురార్పణ,అగ్ని ప్రతిష్టావాహనము, ధ్వజస్థంభ జలాధివాసం, మం? 12-00 గం?లకు ధాన్యాధి వాసం, సా?5-00 గం?లకు ఆధివాసహోమం, రాత్రి గం॥ 7-30 ని?లకు పుష్పాది వాసం శయ్యదిదివాసం,
తేది 10-02-2025 శుద్ధ త్రయోదశి సోమవారము రోజున ఉ? 7-45 ని?లకు యంత్రప్రతిష్టాపన, ధ్వజస్థంభప్రతిష్టాపన, పుర్ణాహుతి హోమం, తదుపరి తీర్థప్రసాద వితరణ.
తేదీ 11-02-2025 శుద్ధ చతుర్దశి మంగళవారము రోజున ఉ? 7-30 ని?లకు హోమ కార్యక్రమం, ధ్వజారోహణం, గరుధముడి కార్యక్రమం,సా॥ 5-30 ని?లకు అశ్వవాహన సేవ, రాత్రి 8-30 ని?లవ శ్రీ వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవము, తదుపరి తీర్థప్రసాద వితరణ,
తేది:12-02-2025 శుద్ధ పౌర్ణమి బుధవారము రోజున ఉ? 7-30 ని?లకు హోమ కార్యక్రమం, ధ్వజారోహణం, తీర్థప్రసాద వితరణ, సా?5-30?లకు కల్పవృక్షసేవ, రాత్రి 7-30ని? లకు రథాంగహోమం,
తేదీ 13-02-2025 శుద్ధ పాడ్యమి గురువారము రోజున ఉ?6-30 లకు శ్రీశ్రీస్వామి తధోత్సవం,
తేదీ 14-02-2025 శుద్ధ విదియ శుక్రవారము రోజున ఉ7-30 ని?లకు సోమ కార్యక్రమం, సా? 5-30 లకు నాగవల్లి సేవ, రాత్రి గం॥ 7-00 లకు మహావల్లిసేవ, రాత్రి గం॥ 8-30 ని?లకు శ్రీ పుష్పయాగం
, నాగవల్లి కార్యక్రమాలు జరుగునని, కావున భక్తాగ్రేసరులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించి, ఆలయ అభివృద్ధికై ధన, కనక,వస్తు రూపాలలో సహాయ సహకారాలు అందించగలరని వేణుగోపాలస్వామి ఆలయ పాలకవర్గం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొంగర విష్ణు వర్ధన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు ఆలయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏడ్ల వెంకటయ్య మృతి చాలా బాధాకరం

### టి పి సి సి సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి.



కొండమల్లేపల్లి, సూర్య న్యూస్ టుడే ఫిబ్రవరి 2
కొండమల్లెపల్లి మండల పరిధిలోని చిన్నఅడి షర్లపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఏడ్ల వెంకటయ్య భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు టీపిసిసి సభ్యులు పిఏసిఎస్ చెర్మన్ డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి. వారితో పాటు చిన్నఅడిశర్లపల్లి మాజీ సర్పంచ్ శ్రీరాములు, కోట్ల జగదీష్ , అందుగుల లింగయ్య, పిల్లి శ్రీను, అంజయ్య, బద్రి, ఆంజనేలు, సైదులు, దుర్గయ్య,కాంగ్రెస్ నాయకులు వారి ఆత్మకు శాంతి కలగాలని ఆ భగవంతున్ని వేడుకున్నారు.

# మణిదీపిక-సృజన్ నిశ్చితార్థ వేడుకలు

### నిశ్చితార్థ వేడుకలలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 2
ఇబ్రహీంపట్నం ఆంగ్లిస్ట్ స్కూల్ యాజమాన్యం నీలం భానుబాబు కూతురు మణిదీపిక-సృజన్ నిశ్చితార్థ వేడుకలు బొంగులూరు ప్రమిద కన్వెన్షన్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. నిశ్చితార్థ వేడుకలకు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి హాజరై కాబోయే నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వేడుకలకు ఇబ్రహీంపట్నం మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని కాబోయే వధూవరులను మనసారా ఆశీర్వదించడం జరిగింది.

# ఉత్తరాది రాష్ట్రాలకు పెరిగిన కేంద్ర పన్నుల్లో వాటా శాతం

- స్థిరంగా జనాభా ఉన్న తెలంగాణకు తగ్గుదల
- ఇప్పటివరకు రాష్ట్రానికి 18,000 కోట్ల మేరకు నష్టం
-వచ్చేఏడాది మరో 4,500 కోట్లు తగ్గ చాన్స్
- దక్షిణాదిలో ఇతర రాష్ట్రాలకూ తీరని నష్టం



హైదరాబాద్, ఫిబ్రవరి 2 జనాభా నియంత్రణే దక్షిణాది రాష్ట్రాలకు శాపంగా మారింది. జనాభా నియంత్రణ పాటించని ఉత్తరాది రాష్ట్రాలకు అధిక మేలు దక్కుతున్నది. దీంతో కేంద్ర పన్నుల్లో తీవ్ర వ్యత్యాసం కొట్టొచ్చినట్టు కానవస్తున్నది. దక్షిణాది రాష్ట్రాలకు న్యాయంగా రావాల్సిన పన్నుల వాటా దకడమే లేదు. ఉత్తరాది రాష్ట్రమైన బీహార్ వివిధ పన్నుల ద్వారా కేంద్రానికి రూపాయి ఇస్తున్నదనుకొంటే, దానికి ప్రతిగా కేంద్రం రూ. 7.26 తిరిగి చెల్లిస్తున్నది. అదే రూపాయి ఇస్తున్న తెలంగాణకు కేవలం 0.47 పైసలనే కేంద్రం విదిలిస్తున్నది. ఒక తెలంగాణకే కాదు.. దక్షిణాది రాష్ట్రాలైన తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ విషయంలోనూ ఇలాంటి అన్యాయమే జరుగుతున్నది. కేంద్ర పన్నుల్లో రాష్ట్రాలకు వాటా నిర్దేశించే సమయంలో జనాభాను కూడా పరిగణనలోకి తీసుకున్నారు. దీంతో జనాభాను నియంత్రిస్తున్న రాష్ట్రాలకు అన్యాయం జరుగుతున్నదని ఆర్థిక నిపుణులే చెప్తున్నారు.

14వ ఆర్థిక సంఘం (2015-2020) తెలంగాణకు కేంద్ర పన్ను ఆదాయం విభజనలో 2.437% వాటాను కట్టబెట్టింది. 15వ ఆర్థిక సంఘం (2021-2026) 2011 నాటి జనాభా లెకలను పరిగణనలోకి తీసుకోవడంతో తెలంగాణ వాటా 2.102 శాతానికి తగ్గింది. అంటే కేంద్ర పన్నుల్లో వచ్చే వాటాలో 0.335% కోత పడింది. ఫలితంగా తెలంగాణకు ఏటా రూ. 4,500 కోట్ల నష్టం కలుగుతున్నట్టు ఆర్థిక నిపుణులు తేల్చి చెప్తున్నారు. నాలుగేండ్లలో తెలంగాణ రాష్ట్రానికి సుమారు రూ. 18,000 కోట్ల జరిగింది. వచ్చే ఏడాది మరో రూ. 4,500 కోట్ల నష్టం జరగనున్నది.

సూర్య
సోమవారం 03
ఫిబ్రవరి 2025

# సరికొత్తగా హెూండా అమేజ్ కారు

- హెూండా అమేజ్ కు ఫేస్ లిఫ్ట్ వెర్షన్
- 2025 మోడల్ లో పలు ఆధునిక ఫీచర్లు
- రూ.7.99 లక్షల నుంచి ధర ప్రారంభం




జపనీస్ కార్ల తయారీ దిగ్గజం హెూండా భారత మార్కెట్లో తన కార్లకు కొత్త సొగసులు అద్దుతోంది. ఇప్పటికే తన సిటీ కారుకు అపెక్స్ వెర్షన్ ప్రకటించిన హెూండా కార్స్ ఇండియా ఆ కారును ఇటీవలే ఢిల్లీలో జరిగిన భారత్ మొబిలిటీ ఎక్స్ పోలో ప్రదర్శించింది. అదే వరుసలో తన అమేజ్ మోడల్ కారుకు కూడా హెూండా కొత్త వెర్షన్ ను తీసుకువస్తోంది. ఇది అమేజ్ కారుకు ఫేస్ లిఫ్ట్ వెర్షన్ అని చెప్పుకోవచ్చు. ఎక్స్ టీరియర్స్, ఇంటీరియర్స్ ను ఆధునికీకరించారు. ఇది 5 స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్, 7 స్పీడ్ ఆటోమేటిక్ సీవీటీ ట్రాన్స్ మిషన్ తో వస్తోంది. ఇంజిన్ కెపాసిటీ 1,199 సీసీ కాగా... సాధారణ పరిస్థితుల్లో లీటర్ కు 19.46 కిలోమీటర్ల మైలేజీ ఇస్తుందని హెూండా ప్రకటించింది. అమేజ్ కారులోనూ హెూండా తన ఐకానిక్ ఐ-వీటెక్ ఇంజిన్ ను అమర్చింది.

సిటీ కారు తరహాలోనే ఇందులోనూ 7 రంగులతో రిథమిక్ యాంబియెంట్ లైటింగ్ థీమ్స్ ను చూడొచ్చు. హెూండా సిటీ కారు ముందు భాగంలో ఉండే లేన్ వాచ్ కెమెరా... రోడ్డుపై ముందు వెళ్లే వాహనాలను గుర్తించి డ్రైవర్ ను అప్రమత్తం చేస్తుంది. ఇందుకోసం హెూండా సెన్సింగ్ టెక్నాలజీ ఉపయోగించారు.


అడాస్, అడాప్టివ్ క్రూయిజ్ కంట్రోల్, లేన్ కీపింగ్ అసిస్ట్ సిస్టమ్ వంటి అడ్వాన్స్ డ్ ఫీచర్లు కూడా ఈ కారులో ఉన్నాయి. ఇన్ఫోటైన్ మెంట్ కోసం 8 అంగుళులా హెచ్ డీ డిస్ ప్లే పొందుపరిచారు. వైర్ లెస్ ఫోన్ చార్జర్, 6 స్పీకర్ సౌండ్ సిస్టమ్, వైర్ లెస్ కనెక్టివిటీ కోసం ఆండ్రాయిడ్ ఆటో, ఆపిల్ కార్ ప్లే, 6 స్టాండర్డ్ ఎయిర్ బ్యాగ్స్ వంటి ఫీచర్లతో హెూండా అమేజ్ ఆల్ న్యూ వెర్షన్ కారు ప్రత్యర్థులకు గట్టి పోటీ ఇస్తుంది.దీని ప్రారంభ ధర రూ.7,99,000 (ఎక్స్ షోరూమ్) అని కంపెనీ వెబ్ సైట్లో పేర్కొన్నారు. ఇందులో టాప్ వేరియంట్ జడ్ఎక్స్ మోడల్ ధర రూ.9.69 లక్షలు (ఎక్స్ షోరూమ్) అని హెూండా కార్స్ ఇండియా వెల్లడించింది.

# పాప్ సింగర్ పై మండిపడుతున్న అమెరికన్లు..

అమెరికా, అమెరికాలో వలసదారుల అరెస్టు, వారిని తిప్పిపంపుతున్న తీరుపై గాయని సెలెనా ఆవేదనకన్నీటితో వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన సెలెం మా కూతుళ్ల కోసం ఏడవలేదేమని ప్రశ్నిస్తున్న అక్రమ వలసదారుల బాధిత తల్లులుప్రెసి డెంట్ గా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక అమెరి కాలో అక్రమంగా ఉంటున్న వారి పట్ల అధికారులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. విస్తృతంగా తనిఖీలు జరుపుతూ అక్రమ వలసదారులను అరెస్టు చేసి వారి స్వదేశాలకు పంపిస్తున్నారు. ఇటీవల భారీ సంఖ్యలో అక్రమ వలసదారులను ట్రంప్ సర్కారు సైనిక విమానంలో పంపించిన విషయం తెలిసిందే. అయితే, చేతులకు బేడీలతో తాగేం దుకు నీళ్లు కూడా ఇవ్వకుండా తమపట్ల అమా నుషంగా ప్రవర్తించారని బాధితులు వాపోయారు.దీనిపై అమెరికాలో ప్రముఖ గాయని, నటి, నిర్మాత సెలెనా గోమెజ్ స్పందిం చారు. అధికారుల తీరు అమానుషంగా ఉందని, అక్రమ వలసదారులను అత్యంత దారుణంగా ట్రీట్ చేస్తున్నారని ఆరోపించింది. కన్నీటితో ప్రశ్నిస్తున్న ఓ వీడియోను ఇటీవల సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఇది కాస్తా వివాదాస్పదంగా మారింది. ఈ వీడియోపై వైట్ హౌస్ కూడా స్పందించింది. అక్రమ వలసదా రులపట్ల గాయని సెలెనా స్పందన ఇదీ అంటూ సదరు వీడియోను తన ట్విట్టర్ హ్యాండిల్ లో పోస్ట్ చేసింది.దీంతో వివాదం మరింత ముదిరింది. సెలెనా తీరుపై అమెరికన్లు తీవ్రంగా మండిపడు తున్నారు. ఆ అక్రమ వలసదారులు చేసిన అకృత్యాల గురించి తెలియదా అని ప్రశ్నిస్తున్నారు. అక్రమ వలసదారుల గురించి ఇప్పుడు కన్నీరు పెడుతున్నారు సరే... వారు అక్రమంగా దేశంలోకి ప్రవేశించి మా బిడ్డలపై అత్యాచారం చేసినప్పుడు, దారుణంగా హత్య చేసినప్పుడు కన్నీరు పెట్టలేదేమని నిలదీస్తున్నారు.

ఎవరీ సెలెనా?

బాలనటిగా హాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన సెలెనా గోమెజ్.. గాయనిగా, నటిగా, నిర్మాతగా రాణిస ్తున్నారు. సెలెనా అమెరికాలో పుట్టిపెరిగినా ఆమె పూర్వీకులు మెక్సికో నుంచి యూఎస్ఏకు వలస




వచ్చారు. ఇటీవల ట్రంప్ సర్కారు అక్రమంగా అమెరికాలో ఉంటున్న మెక్సికన్ క్రిమినల్స్ ను అరెస్టు చేసి సైనిక విమానంలో వెనక్కి పంపించింది. దీనిపై సెలెనా స్పందిస్తూ... "నా వాళ్ల (మెక్సికన్ ప్రజల) పై దాడి జరుగుతోంది, పిల్లలు పెద్దలనే తేడా లేకుండా దాడులకు గురవుతున్నారు. వారికోసం ఏదైనా చేయాలని ఉంది కానీ ఏంచేయాలో అర్థం కావడంలేదు. కానీ నేను చేయగలిగిన సాయం తప్పకుండా చేస్తానని ప్రామిస్ చేస్తున్నా" అంటూ సెలెనా కన్నీళ్లతో తన ఇన్ స్టాలో వీడియో పోస్ట్ చేశారు. నెటిజన్ల నుంచి తీవ్ర వ్యతిరేకత రావడంతో వీడియోను తొలగించారు.

## మూడున్నర కోట్లతో పుల్లూరు నారసింహ క్షేత్రాన్ని అభివృద్ధి చేశా

సిద్దిపేట,: పుల్లూరు నారసింహ క్షేత్రాన్ని సుమారు మూడున్నర కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో జరుగుతున్న పుల్లూరు బండ జాతర చివరి రోజు ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..బండ పైకి వాహనాలు వెళ్లడం కోసం 35 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు, 35 లక్షల టీటీడీ నిధులతో దేవాలయాన్ని పునరుద్ధరింప జేశామన్నారు. 10 లక్షల రూపాయలతో దేవాలయం చుట్టూ షెడ్ నిర్మించినట్లు వివరించారు. బండపై మంచినీటి సమస్యను శాశ్వతంగా దూరం చేయడం కోసం 80 లక్షల రూపాయలతో మంచినీటి ట్యాంకును నిర్మాణం చేశాం. 50 లక్షల రూపాయలతో బండపై కల్యాణ మండపం, సుమారు 20 లక్షల రూపాయలతో సుడా పార్క్ ను ఏర్పాటు చేసి వచ్చే భక్తులకు ఆహ్లాదాన్ని ఇచ్చామన్నారు. ఇలా అనేక అభివృద్ధి పనులు చేసినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్‌లో మరిన్ని నిధులు కేటాయించి దేవాలయాన్ని మరింత గొప్పగా అభివృద్ధి చేస్తామని వివరించారు. పుల్లూరు బండ క్షేత్రాన్ని పర్యాటకంగా, ఆధ్యాత్మికంగా తీర్చి దిద్దుతామని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన రాష్ట్రంలో ఎన్నో దేవాలయాలు అభివృద్ధి చేసుకున్నాం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క దేవాలయానికి కూడా నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు. కాళేశ్వరం జలాలతో స్వామి పాదాలు కడుగుతా అని చెప్పి ఆచరణలో చేసి చూపించామన్నారు.

## కేటీఆర్‌కు ఘన స్వాగతం

వికారాబాద్ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరిగి నియోజకవర్గంలో పర్యటించారు. పూడూరు మండలం సోమన్‌గుర్తి గేటు వద్ద కేటీఆర్‌కు ఘన స్వాగతం లభించింది. కేటీఆర్‌కు పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డితో పాటు ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చారు.

## బడ్జెట్ పోలవరానికి రూ. 12,157.53 కోట్లు

అమరావతి, :కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పోలవరం ప్రాజెక్టుకు నిధులు కేటాయింపును ప్రస్తావించారు. పోలవరానికి రూ. 12,157.53 కోట్లను కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. శనివారం 2025-26 వార్షిక బడ్జెట్‌ను కేంద్ర మంత్రి లోక్‌సభలో ప్రవేశపెట్టారు. దాదాపు గంట 15 నిమిషాల పాటు కొనసాగిన బడ్జెట్ ప్రసంగంలో కీలక ప్రాజెక్టులపై నిధుల కేటాయింపును వెల్లడించారు. ఇందులో భాగంగా గతంలో ప్రకటించిన విధంగా పోలవరానికి నిధుల కేటాయింపును బడ్జెట్‌లో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టును ఏలూరు, తూర్పుగోదావరి జిల్లాల మధ్య నుంచి వెళ్లే గోదావరి నదిపై బహుళార్థక ప్రాజెక్టుగా నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు గత కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్ట్ హెూదాను కల్పించింది. గత దశాబ్దకాలంగా ప్రాజెక్టు పనులు కొనసాగుతున్నాయి. 2024లో జరిగిన ఎన్నికల్లో ఏపీలో అధికారంలోకి వచ్చిన టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పార్టీలు ఘన విజయం సాధించాయి. దీంతో కేంద్రంలోని ఎన్డీయే కూటమిలో రాష్ట్రకూటమి కీలకంగా మారింది. గత ఏడు నెలలుగా కేంద్రం రాష్ట్రానికి ఆపన్నహస్తం అందిస్తూ వస్తుంది. ఇటీవల విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు రూ. 11,440 కోట్లను కేంద్రం ప్రత్యేక ప్యాకేజీ కింద ప్రకటించింది.

## ఇది భారత బడ్జెట్టా, లేక బీహార్ బడ్జెట్టా?:



బీహార్ లో ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనుండడంతో, ఆ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ లో అత్యధిక కేటాయింపులు చేశారని బీజేపీపై విపక్ష కాంగ్రెస్ తీవ్ర విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో, తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి కూడా తీవ్ర స్థాయిలో స్పందించారు. ఇది భారత బడ్జెట్టా లేక బీహార్ బడ్జెట్టా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణకు ఒక్క ప్రాజెక్టు కూడా ఇవ్వరా? అని మండిపడ్డారు. మెట్రో రైలు విస్తరణ అంశంపై కిషన్ రెడ్డికి బాధ్యత లేదా? అని జీవన్ రెడ్డి ప్రశ్నించారు. ఇటీవల పసుపు బోర్డు ప్రకటించారని, కానీ బడ్జెట్ లో దానికి సంబంధించి ఎలాంటి నిధులు ప్రకటించలేదని విమర్శించారు.

## కుంభమేళాలో కోల్డ్ ప్లే సింగర్...

ప్రయాగ్ రాజ్ లో జరుగుతున్న మహా కుంభమేళాకు ఆదివారం ఓ ప్రత్యేక అతిథి హాజరయ్యారు. కోల్డ్ ప్లే కాన్సర్ట్ లలో తన పాటలతో యూత్ ను ఉర్రూతలూగిస్తున్న సింగర్ క్రిస్ మార్టిన్ శనివారం కుంభమేళాలో పాల్గొన్నారు. తన స్నేహితురాలు డకోటా జాన్సన్ తో కలిసి మహాకుంభ్ నగర్ కు చేరుకున్న క్రిస్ మార్టిన్... త్రివేణి సంగమంలో పుణ్య స్నానం చేశారు. ఈ జంట పుణ్య స్నానం చేస్తూ మహా శివుడికి నమస్కరిస్తున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకలో పాల్గొనడంపై క్రిస్ మార్టిన్ సంతోషం వ్యక్తం చేశారు. కాగా, ఇటీవల దేశంలోని వివిధ నగరాలలో కోల్డ్ ప్లే సంగీత కచేరీలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమాలతో క్రిస్ మార్టిన్ బాగా పాప్యులర్ అయ్యారు. ముంబై, గుజరాత్ లలో జరిగిన షోలకు అభిమానులు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలోనే క్రిస్ మార్టిన్, డకోటా జాన్సన్ కుంభమేళాలో పాల్గొని పుణ్య స్నానం చేశారు.

## లోక్‌సభకు రూ.903 కోట్లు, రాజ్యసభకు రూ.413 కోట్లు



న్యూఢిల్లీ : కేంద్ర బడ్జెట్‌లో లోక్‌స భకు రూ.903కోట్లు కేటాయించారు. ఇది రాజ్యసభకు కేటాయించిన మొత్తం కన్నా రెండింతలు ఎక్కువ. మొత్తం రూ.903 కోట్లలో లోక్‌సభ సెక్రటేరియట్‌కు రూ.5 58.81 కోట్లు కేటాయించినట్లు సంబంధిత వర్గాలు ఆదివారం పేర్కొన్నాయి. వీటిలో సంసద్ టివి గ్రాంట్లు కూడా ఉన్నాయని అన్నారు. రూ.413 కోట్లు రాజ్యసభకు కేటాయించగా, రూ. 2.52 కోట్లు రాజ్యసభ సెక్రటేరియట్‌లో చైర్మన్, డిప్యూటీ చైర్మన్‌ల జీతాలు, అలవెన్సుల కోసం కేటాయించబడ్డాయి.రాజ్యసభ బడ్జెట్‌లో రాజ్యసభ సెక్రటేరియట్‌లోని ప్రతిపక్ష నేతల జీతాలు, అలవెన్సుల కోసం ప్రత్యేకంగా రూ.3 కోట్లు కేటాయించారు. రాజ్యసభలోని 245 మంది సభ్యుల కోసం రూ.98.84 కోట్లు కేటాయించారని అన్నారు.లోక్‌సభ బడ్జెట్‌లో స్పీకర్, డిప్యూటీ స్పీకర్‌ల జీతాలు, అలవెన్సుల కోసం రూ.1.56 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. లోక్‌సభలో సభ్యుల కోసం రూ.338.79 కోట్లు కేటాయించగా, లోక్‌సభలో 543 మంది సభ్యులు ఉన్నారు. అయితే ప్రతిపక్ష నేత కార్యాలయానికి ప్రత్యేక కేటాయింపులు లేవని అన్నారు. గత పదేళ్లుగా లోక్‌సభలో ప్రతిపక్ష నేత ఎవరూ లేరు.

## నల్గొండలో ఏకంగా సీఐనే బ్లాక్ మెయిల్ చేసిన నకిలీ విలేకర్ల ముఠా

నల్గొండ జిల్లాలో నకిలీ విలేకర్ల ముఠా ఒకటి పోలీసులను టార్గెట్ చేసింది. అక్రమాలు బయటపెడతామంటూ బెదిరింపులకు పాల్పడుతోంది. వీరి డిమాండ్లకు ఓ సీఐ తలొగ్గడం గమనార్హం. రూ.5 లక్షలు ఇవ్వాలని సదరు ముఠా డిమాండ్ చేయగా.. వారి ఆగడాలు తట్టుకోలేక సీఐ తన మిత్రుడి ద్వారా రూ 1.10 లక్షలు ముట్టజెప్పినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఆ ముఠా బెదిరింపులు ఆగలేదు. తాము డిమాండ్ చేసిన సొమ్ములో మిగతా రూ.4 లక్షలు ఇవ్వాలంటూ వేధించడం ప్రారంభించింది. ఈ ముఠా ఆగడాలు భరించలేక సదరు సీఐ తన శాఖలోని ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం.

## ముంబయిలో టెన్నిస్ బాల్ క్రికెట్ ఆడిన రిషి సునాక్

భారత పర్యటనకు వచ్చిన రిషి సునాక్
వివిధ కార్యక్రమాలతో బిజీ
టెన్నిస్ బాల్ క్రికెట్ ఆడనిదే ముంబయి పర్యటన పూర్తికాదంటూ ట్వీట్



బ్రిటన్ మాజీ ప్రధాని, ఇన్ఫోసిస్ నారాయణమూర్తి అల్లుడు రిషి సునాక్ ప్రస్తుతం భారత్ లో పర్యటిస్తున్నారు. వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటూ బిజీగా ఉన్నారు. ముంబయి మహా నగరానికి వచ్చిన రిషి సునాక్ స్థానికులతో కలిసి ఉత్సాహంగా క్రికెట్ ఆడారు. దీనికి సంబంధించిన ఫొటోను సునాక్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు. ముంబయి వస్తే టెన్నిస్ బాల్ క్రికెట్ ఆడాల్సిందే... టెన్నిస్ బాల్ క్రికెట్ ఆడకుండా ముంబయి పర్యటన పూర్తి కాదు అని ఈ భారత్ అల్లుడు పేర్కొన్నారు. 2022లో బ్రిటన్ ప్రధానిగా పగ్గాలు చేపట్టిన రిషి సునాక్... 2024 ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. రెండేళ్ల పాటు ఆయన ప్రధానిగా కొనసాగారు. రిషి సునాక్... 2009లో ఇన్ఫోసిస్ నారాయణమూర్తి-సుధామూర్తి దంపతుల కుమార్తె అక్షత మూర్తిని వివాహమాడారు. రిషి సునాక్-అక్షత మూర్తి దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
సోమవారం 03 ఫిబ్రవరి 2025

# సింగరేణి జిఎం( పర్సనల్) ఐఆర్ అండ్ పిఎం కవిత నాయుడుకి జీఎం (పర్సనల్) వెల్ఫేర్ గా అదనపు బాధ్యతలు.

**ఘనంగా సన్మానించిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి)నాయకులు.**



కొత్తగూడెం సింగరేణి జి.ఎం. (పర్సనల్) ఐ.ఆర్.పి.ఎం కవిత నాయుడు కి జిఎం (పర్సనల్) వెల్ఫేర్ గా అదనపు భాద్యతలను ఇచ్చిన సందర్బంగా ఈరోజు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏ ఐటీయూసీ) సలహా దారులు దమ్మాలపాటి శేషయ్య, కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, కొత్తగూడెం కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్.వి.రమణమూర్తి తదితర యూనియన్ నాయకులు సన్మానించినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ నీతి నిజాయితీగా జి.ఎం (పర్సనల్) ఐ ఆర్ అండ్ పి.ఎం గా పనిచేస్తున్న కవిత నాయుడు జి.ఎం (పర్సనల్) వెల్ఫేర్ బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వహిస్తూ కార్మికుల సమస్యలను పరిస్కరిస్తారని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కార్పొరేట్ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ క్రిస్టోఫర్, బ్రాంచ్ సహాయ కార్యదర్శి ఎస్.రాము, సీనియర్ నాయకులు మాతాంగి లింగయ్య,వివిద డిపార్ట్మెంట్ల పిట్ కార్యదర్శులు టి. నాగయ్య, రామ్ శంకర్, సుధీర్, బొంతు శ్రీను, నితిన్, శ్యామ్, రామకృష్ణ, రబ్బని, సుష్మా, జీడి రమేశ్, రవీందర్, బొట్ల లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విమానాశ్రయం , మైనింగ్ యూనివర్సిటీకి నిధులేవీ.

**సంపన్నుల బడ్జెట్ ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్.**


**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**



కొత్తగూడెర్ ప్రతినిధి : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ప్రతిపా దనలో ఉన్న విమానా్ర శయం నిర్మాణంకోసం అదేవిధంగా మైనింగ్ యూనివర్సిటీ ఏర్పాటుకు కోసం కేంద్ర బడ్జెట్లో కేటాయింపులు జరపకపోవడం జిల్లా ప్రజలను నిరాశకు గురిచేసిందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. కేంద్ర ఆర్థిక శాఖా మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 2025-26 కేంద్ర బడ్జెట్ సాబీర్ పాషా స్పందిస్తూ వ్యవసాయ, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాలను పూర్తిగా బడ్జెట్లో పూర్తిగా విస్మరించి రైతులను, నిరుద్యోగులను నిరాశకు గురిచేశారన్నారు. గత ఏడాదికంటే మౌలిక సదుపాయాల అభివృద్ధికి కోసం కేటాయించే నిధుల్లో కోతలు విధించడమేంటని ప్రశ్నించారు. మధ్యతరగతి వర్గాల ఆర్థిక భారాన్ని తగ్గించే విధంగా ఆదాయపన్ను విషయంలో ప్రత్యేకమైన చర్యలు తీసుకోలేదని విమర్శించారు. పసుపు బోర్డు ఏర్పాటు చేస్తున్నామని గొప్పలు చెప్పుకున్న కేంద్రం అందుకు నిధులు కేటాయించలేదని, విభజన హామీల ఊసెత్తలేదని, హైదరాబాద్ రీజనల్ రింగు రోడ్డు, మూసి నది ప్రక్షాళన, మెట్రో రైల్ విస్తరణ వంటి వాటికి కేంద్రం నిధులు కేటాయించకుండా తెలంగాణా రాష్ట్రానికి అన్యాయం చేశారని, నిర్మలమ్మది సంపన్నుల బడ్జెట్, ధనికులు, కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాసే బడ్జెట్ మాత్రమేనని సాబీర్ పాషా విమర్శించారు.

# పాత అలైన్మెంట్ ప్రకారమే జాతీయ రహదారి నిర్మాణం చేపట్టాలి.

**తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం శ్రీనివాసులు డిమాండ్.**



నాగర్ కర్నూలు
హైదరాబాద్ నుండి నంద్యాల వరకు నిర్మిస్తున్న జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తాడూరు మండల కేంద్రంలో ఏదైతే పాత అలైన్మెంట్ ఉందో దాని గుండా కాకుండా పెద్ద రైతులు భూస్వాముల పొలాల గుండా వెళ్లకుండా సర్వే నెంబర్ 165 /కె దళితుల భూముల్లో నుండి రహదారి వెళ్లేందుకు సర్వే చేస్తున్న సందర్భంగా తాడూరు గ్రామానికి చెందిన మంచాల శేఖర్ పురుగుమందు తాగి ఆత్మహత్య చేశారని చింత కురుమూర్తి ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం ప్రయత్నం చేయటం అధికారులు పెత్తందారులు ఎంత ఒత్తిడి చేస్తున్నారో అర్థమవుతుందని తమ భూముల్లో నుండి జాతీయ రహదారి నిర్మాణం చేపడితే ప్రాణాలు సైతం వదులుకుంటాము కానీ భూములు వదలమని చెప్పడం సరికాదని పేదల దళితుల భూముల్లో చిన్న సన్నగా రైతుల భూముల్లో జాతీయ రహదారి నిర్మాణం చేయడం దుర్మార్గమని పాత అలైన్మెంట్ ఏదైతే ఉందో దాని ప్రకారం రహదారి నిర్మాణం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేని ఎడల రైతాంగాన్ని సమీకరించి తెలంగాణ రైతు సంఘం నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# నిర్మలమ్మది సంపన్నుల బడ్జెట్.

**ఉపాధి, వ్యవసాయ రంగాల పట్ల ఉదాసీనత.**

**సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు.**



ఖమ్మం .
కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన 2025 - 26 కేంద్ర బడ్జెట్ సంపన్నుల బడ్జెట్ అని నిర్మలా సీతారామన్ మరోసారి ధనిక, కార్పొరేట్ వర్గాలకు కొమ్ముకాశారని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు ఆరోపించారు. అంకెల గారడీ చేసిందని ఆయన తెలిపారు. కేంద్ర బడ్జెట్పై స్పందిస్తూ శనివారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. దేశంలో నిరుద్యోగం పెరిగి ఉపాధి లేక యువత దేశానికి భారమవుతున్న దశలో ఉపాధి రంగాలను పూర్తిగా విస్మరించారని ఆయన తెలిపారు. 11 ఏళ్ల బిజెపి పాలనలో నిరుద్యోగం గననీయంగా పెరిగిందని పెరిగిన నిరుద్యోగానికి తగిన రీతిలో ఉపాధి కల్పన లేదన్నారు. అసలు ఉపాధి కల్పన ఊసెత్తలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికీ దేశంలో 50 శాతానికి పైబడి వ్యవసాయ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారని అటువంటి వ్యవసాయ రంగం పట్ల ఉదాసీన వైఖరి అవలంభించారన్నారు. ప్రతి బడ్జెట్లోనూ వ్యవసాయ రంగానికి కేటాయింపులు జరపడం దానిని ఖర్చు చేయకపోవడం అలవాటుగా, బిజెపికి అనవాయితీగా వస్తుందన్నారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలను నిలువరించే ఏ చర్య బడ్జెట్లో లేదని ఇది సంపన్నులను మరింత సంపన్నులుగా పేదవాడిని మరింత పేదవానిగా మార్చే బడ్జెట్ అని హేమంతరావు స్పష్టం చేశారు. సంక్షేమ పథకాలు, ఆరోగ్యం, విద్య, వైద్యం, గ్రామీణ పేదలకు అవసరమైన గ్రామీణ ఉపాధి హామీ పథకం మొదలైన వాటికి నామ మాత్రపు కేటాయింపులు చేశారని ఆరోపించారు. బీమా రంగంలో నూరు శాతం ఎఫ్ డి ఐలను ఆహ్వానించడం ద్వారా ప్రైవేటు రంగానికి మోడీ సర్కార్ తలొగ్గినట్లు అయిందని దీనితో పబ్లిక్ సెక్టార్ పూర్తిగా దెబ్బతింటుందని ఆయన తెలిపారు. ధరల నియంత్రణకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోలేదని దీనితో పేదలు మరింత ఇబ్బందులు పడే అవకాశం ఉందన్నారు. తెలంగాణ పట్ల రాజకీయ వివక్ష ప్రదర్శించారని హేమంతరావు తెలిపారు. ఒక రాష్ట్రంగా పరిగణించకుండా కక్ష సాధింపు ధోరణిని అవలంభించారని ఇది కేవలం బిజెపి రాజకీయ అవసరాలు, మోడీ అనియయుల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ అని హేమంతరావు తెలిపారు.

# సెంట్రల్ కౌన్సెల్ మెంబెర్స్ ను జీఎం కేజీఎం పరిచయం చేసిన వైస్ ప్రెసిడెంట్ రజాక్.



కొత్తగూడెం ఐ ఎన్ టీ యు సి అల్ ఇండియా ప్రెసిడెంట్ సంజీవరెడ్డి సారథ్యంలోఐ ఎన్ టీ యు సి సెక్రటరీ జనరల్ జానక్ ప్రసాద్ నాయకత్వంలో మేరకు ఇటీవల కొత్తగూడెం ఏరియా నుండి కొత్తగా సెంట్రల్ కౌన్సిల్ లో కొంతమందికి స్థానం కల్పించడం జరిగినది. వారిని ఈ రోజు కొత్తగూడెం ఏరియా జీఎం షాలేం రాజు కు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ సమక్షంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ పరిచయం చేయడం జరిగినది. అదేవిదంగా కొత్తగా జీఎం స్ట్రక్చర్ , బ్రాంచ్ కమిటీ మెంబెర్ లు ఎన్నిక కాబడిన ఐ ఎన్ టీ యు సి నాయకులను కూడా ఈ సందర్బంగా జీఎం కు పరిచయం చేయడం జరిగినది.ఈ సందర్బంగా జీఎం మాట్లాడుతూ సేఫ్టీ తో కూడిన ప్రొడక్షన్ రావడానికి ఐ ఎన్ టీ యు సి యూనియన్ సహాయ సహకారాలు అందించాలని కోరినారు. ఈ పరిచయ కార్యక్రమాన్ని ఉద్దేశించి రజాక్ మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాను ప్రొడక్షన్, ప్రొడక్టివిటీ సంక్షేమభివృద్ధిలో ముందుకు తీసుకుపోవడానికి ఐ ఎన్ టీ యు సి నాయకులు తోడ్పాటును అందిస్తారని హామీ ఇవ్వడం జరిగినది. పదవులు వచ్చిన అందరికీ శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు.
ఐ ఎన్ టీ యు సి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్, కేజీఎం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండీ. రజాక్, జనరల్ సెక్రటరీ ఆల్బర్ట్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బూటుక రాజేశ్వర్ రావు, బావి నాగేశ్వరరావు, జిదుల రాజేశ్వరరావుసెంట్రల్ కమిటీ మెంబెర్ లు సకినాల సమ్మయ్య, పోశం శ్రీనివాస్, మల్లారపు కొమరయ్య, రామారావు, బ్రాంచ్ నాయకులు గౌస్ ,భీముడు, విప్లవ రెడ్డి, సీతారామరాజు,జీఎం స్ట్రక్చర్ మెంబెర్స్ చెన్నకేశవ, టీ. నాగార్జున, చీఫ్ ఆర్గనైజషన్ సెక్రటరీ ఎస్ కె గౌస్, పిట్ సెక్రటరీ లు చిలక రాజయ్య, సత్తార్ పాషా, %ఎష్ట్ర%. కుమార్, నటరాజు, సంగారావు జల్లి కిరణ్,. ఐ ఎన్ టీ యు సి నాయకులు రామ్మోహన్ రావు, వల్లలా సంబమూర్తి, వై శంకర్, కె. కుమార్, కె. క్రిష్ణ, కల్వల శ్రీనివాస్, మురళి,,తదితరులు పాల్గొన్నారు.

# మా పోడు భూములు మాకు ఇవ్వాలి లేదంటే పోరాటానికి సిద్ధం..

**ప్రభుత్వం ఇప్పటికి అయినా న్యాయం చెయ్యాలి**

**పినపాక ఆదివాసీలు**



పినపాక
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం మారేడుగూడెం గ్రామస్తులు 2006 సవంత్సరం కన్న ముందు ఎన్నో ఏళ్ల నుంచి పోడు భూమి కొట్టుకొని సాగుచేసుకొని జీవనం సాగిస్తున్నపుడు. 2006 ఆటవి హక్కుల చట్టం ప్రకారం 2008 సంవత్సరంలో సర్వే చేసి 2009 సంవత్సరంలో పోడు పట్టాలు అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇచ్చారు. ప్రభుత్వం పోడుపట్టలు ఇచ్చిన గానీ ఫారెస్ట్ ఆధికారుల అరాచకం ఆగ లేదు. పోడుపట్టలు ఉన్నటువంటి గిరిజనుల భూములను బలవంతంగా లాగేసుకొని పట్టాలు ఉన్నాయి అనిచెప్పినా విన్నకుండా మా భూములు మాకు ఇవ్వాలని అడిగితె... వారిపై కేసులు పెట్టటం మళ్ళీ అడిగితే అడిగే వారి పిల్లలపై క్రిమినల్ కేసులు పెడతాం అని బెదిరిస్తున్నారు.ఇదే తరుణం లో జనవరి 30 న గురువారము న కూడా మళ్ళీ కేసుపెట్టారు. గిరిజనులపై ఫారెస్ట్ ఆధికారుల అరాచకాలు, అధికార జులుం ఎప్పటికి అప్పుడు చూపిస్తూనే ఉన్నారు...అధికారం ఉంటే ఏదైనా చేయొచ్చా. ఎలా అయినా ప్రవర్తించవచ్చా. ప్రభుత్వం ఉద్యోగులు అంటే అంత ప్రత్యేకమా. ఆదివాసి బిడ్డల హక్కులను అడిగినా మాకు న్యాయం చెయ్యాలని విన్నమించిన అన్యాయం గా వారిపై ఫారెస్ట్ అధికారులు కేసులు పెడుతారా. ఇదెక్కడి న్యాయం అని మాకు తగు న్యాయం చెయ్యాలని మా బిడ్డల బతుకుకు ఒక మార్గం చూపించాలని మారేడుగూడెం ఆదివాసులు వారి గోడును విన్నమించుకుంటున్నారు. ఈ కార్యక్రమం లో సోంబోయిన కృష్ణ, మాడే పొట్టయ్యా, అరేం పగిడయ్య, మాడే చిన్న సోమయ్య, కోరం జయంతి, కోరం మల్లమ్మ తదితరులు గ్రామస్తులు పాల్గొన్నారు...

# ఐ టి సి గుర్తింపు సంఘం ఎన్నికల్లో టీఎన్టీయూసీ ఘన విజయం

**- విజయకేతనం ఎగురవేసిన కనకమెడల.**



బూర్గంపాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక ఐటిసి పిఎస్పీడీ లో యూనియన్ ఎన్నికలు స్థానిక ఎన్నికలను తలపిస్తూ ప్రతిష్టాత్మకంగా సాగిన ఐటీసీ గుర్తింపు సంఘం ఎన్నికలలో మరోసారి టిఎన్టియుసి విజయకేతనం ఎగురవేసింది. సారపాక లోని ఐటిసి పిఎస్పీడీలో శుక్రవారం ఉదయం 6 గంటలకు ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది . సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ ముగిసింది. మొత్తం ఓటర్లు 1253 మంది ఉండగా 1252 మంది కార్మికులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్ల లెక్కింపు కార్యక్రమం సాయంత్రం 6 గంటలకు ఎన్నికల అధికారులు అభ్యర్థుల సమక్షంలో లెక్కించారు. పోలైన ఓట్లలో టిఎంటిసికి 480, ఐ ఎన్ టి సి కి 420, బి ఆర్ టి యూకు 310 బి ఎం ఎస్ కు 21 టియుకి 18 ఓట్లు రాగా మిగిలిన మూడు ఓట్లు చల్లనివిగా పరిగణించారు. ప్రతిపక్ష ఐ ఎన్ టి యు సి కంటే 60 ఓట్ల మెజారిటీతో అధికార టి ఎన్ టి యు సి మరోసారి విజయాన్ని నమోదు చేసుకుంది. బి ఆర్ టి యు 310 ఓట్లు సాధించింది. టి ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు పోటు రంగారావు సారథ్యంలో టిఎన్టియుసి అధ్యక్షులు కనకమెడల హరిప్రసాద్ ఆధ్వర్యంలో మరొకసారి టిఎన్టియుసి విజయం సాధించింది. రెండుసార్లు విజయం సాధించడం పట్ల టిఎన్టియుసి మిత్రపక్షాలు హర్షం వ్యక్తం చేస్తూ గెలుపునకు కృషిచేసిన కార్మికులకు కృతజ్ఞతలు తెలిపినారు.

# బాధిత కుటుంబాలకు భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్.



ఖమ్మం సత్తుపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనా రోగ్యంతో మరణించిన కానిస్టే ంల్ పి.వెంకటకృష్ణ కుటుంబ సభ్యులకు రూ. 7,99,790/- భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు ను శనివారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

సూర్య
తెలుగు దిన పత్రిక
సోమవారం 03 ఫిబ్రవరి 2025

# జాంబవవారసులం గ్రూపు ఆర్థిక చేయూత.

ప్రమాదవశాత్తు చనిపోయిన కొలికపోగు సోమయ్య కుటుంబానికి 75 వేలు ఆర్థిక సహాయం.

ఎందరికో సహాయం చేస్తూ మానవత్వం చాటుకుంటున్న జాంబవవాసులం గ్రూప్.



ఖమ్మం
ఆపదలో ఉన్నవారికి మేమున్నామంటూ సాయం చేస్తూ ఎందరికో బాసటగా నిలుస్తున్న జాంబవవారసులం గ్రూపు. ప్రమాదవశాత్తు మరణించిన సోమయ్య కుటుంబానికి శనివారం జాంబవ వారసులం గ్రూపు సభ్యులు తమ గ్రూపు సభ్యులు ద్వారా సేకరించిన 75 వేల రూపాయలను అందజేశారు.

వివరాల్లోకెళితే... ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, ఎర్రబోయినపల్లి గ్రామానికి చెందిన కొలికపోగు సోమయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించటం జరిగింది. అతనికి భార్య, ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. సోమయ్య జాంబవవారసులం గ్రూపులో సభ్యుడుగా ఉండటంతో ఆ గ్రూపులోని సభ్యులు అందరూ కలిసి తలా కొంత జమచేయగా వచ్చిన 75,000 రూపాయలను కల్లూరు లోని యూనియన్ బ్యాంక్ లో సోమయ్య కూతురు కొలికపోగు శ్రీతపస్వి పేరు మీద ఫిక్సడ్ డిపాజిట్ చేయటం జరిగింది. అట్టి బాండ్ పేపర్ ను శనివారం ఖమ్మంలోని సంఘ కార్యాలయంలో తహశీల్దార్ కోట రవికుమార్ చేతులమీదుగా సోమయ్య కుటుంబసభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమయ్య కుటుంబ సభ్యులతో పాటు బొజ్జ గంగన్న, పేరెల్లి శ్రీను, కిన్నెర వెంకటేశ్వర్లు, తోటపల్లి జీవన్, కంచర్ల కర్నాకర్, కనకం సైదులు, మరికంటి కన్నారావు, కేదాస్ కృష్ణ, పెనుగూరి కోటేశ్వరరావు, ఆరెంపుల అంబేద్కర్, నెమలి కిషోర్, గురిజాల నరేష్, దాసరి చంద్రశేఖర్, తోళ్ల శ్రీను, పరిమల రాము, కోట జగదీష్, కాంపాటి ప్రభుదాస్, బాలమర్తి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు.. సొంత స్థలం ఉండి ఇల్లు లేని వారికి మొదటి ప్రాధాన్యత.



హైదారాబాద్
ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులను మరోసారి పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులను హౌసింగ్ కార్పొరేషన్ ఆదేశించింది.అనర్హుల పేర్లను తొలగించాలని సూచించింది.దరఖాస్తులను 3 కేటగిరీలుగా (ఎల్1, ఎల్2, ఎల్3)విభజించింది. ఎల్1లోకి సొంత స్థలం ఉండి ఇళ్లు లేని వాళ్లు, ఎల్ 2లోకి స్థలం, ఇళ్లు రెండూ లేని వాళ్లు, ఎల్ 3లోకి అద్దె/రేకులు/పెంకుటిళ్లలో ఉన్నవారు వస్తారు. తొలి దశలో ఎల్ 1 కేటగిరీ వారికి ఇళ్లు వస్తాయని సమాచారం.ఇక ఉమ్మడి రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లు పొంది సొంత నిధులతో వాటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్న వారికి ఆర్థిక సాయం చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. ఆర్థిక సాయం పూర్తిగా అందని, సగం డబ్బులు పొందిన లబ్ధిదారులకు సాయం చేయనున్నట్లు తెలుస్తోంది. అప్పటి ప్రభుత్వం ఎంత అమౌంట్ ఇచ్చింది, ఇంకెంత ఇవ్వాల్సి ఉందనే వివరాలను హౌసింగ్ శాఖ సేకరించింది. ఇలాంటి లబ్ధిదారులు సుమారు 2 లక్షల మంది ఉంటారని అంచనా.ఇందిరమ్మ అప్లికేషన్లను మరోసారి వెరిఫికేషన్ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రతి అప్లికేషన్ ను క్షుణ్నంగా పరిశీలించి లబ్ధిదారులనుఎంపిక చేయాలని జిల్లా కలెక్టర్లు, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ వీపీ గౌతమ్ ఆదేశించారు. ఈ మేరకు గురువారం ఆయన సర్క్యులర్ ను జారీ చేశారు.

## ఏడాది పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరు

జోగులాంబ కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏ ఒక్కరూ సంతోషంగా లేరని, కనీసం పంటలక మద్దతు ధర కూడా లభించడం లేదని మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి విమ ర్శించారు. రైతులు తెచ్చిన పల్లీలను ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే కొను గోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్‌ని ఆయన శనివా రం సందర్శించారు. మార్కెట్లో రైతులకు దక్కుతున్న మద్దతు ధర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ. రైతులకు మద్దతు ధర కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్లు మీదకు వచ్చి ఆందోళనలు చేయాల్సిన దుస్థితి నెలకొందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్నా రాష్ట్రంలో ఏ ఒక్క వర్గం ప్రజలు కూడా సంతోషంగా లేరన్నారు.

# శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.

- ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ.



కొత్తగూడెం
శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఐ డి ఓ సి కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు.

శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూటి ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసిఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు.

ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు.

ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రం కు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు.

ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ , జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 23 పోలింగ్ కేంద్రాల పరిధిలో 1949 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. దీనిలో పురుషులు1038 మరియు మహిళలు 911 మంది ఉన్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ తుది జాబితా అనంతరం ఉపాధ్యాయ ఓటర్ నమోదు దరఖాస్తులు 108 ఉన్నాయని, అందులో 47 ఆమోదించబడినవని,27 దరఖాస్తులు తిరస్కరించబడిన అని తెలిపారు. అధికారుల వద్ద 34 ఉపాధ్యాయుల ఓటర్ నమోదు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని పరిశీలించి సకాలంలో పంపించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు.

ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, సి పి ఓ సంజీవరావు, ఎన్నికల సూపర్డెంట్ ధార ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భూభ్రమణాని వీక్షించగలం

సోషల్ మీడియాలో అద్భుత చిత్రీకరణ దృశ్యాలు

న్యూఢిల్లీ భూభ్రమణానికి సంబంధించిన అద్భుతమైన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. భారతీయ ఖగోళ శాస్త్రవేత్త డోర్జే అంగ్‌చుక్ లద్దాఖ్‌లో భూమి భ్రమిస్తున్న వీడియోను టైమ్‌లాప్స్‌లో బంధించారు. హాన్లేలోని ఇండియన్ ఆస్ట్రోనామికల్ అబ్జర్వేటరీలో ఇంజినీర్-ఇన్‌ఛార్జిగా పనిచేస్తున్న అంగ్‌చుక్.. 24 గంటల పాటు టైమ్‌లాప్స్‌ను ఉపయోగించి వీడియో తీశారు. ఈ మొత్తాన్ని ఒక నిమిషం వీడియోగా క్రోడీకరించారు. ఇందులో భూమి ఎలా భ్రమిస్తోందో స్పష్టంగా కనిపిస్తోంది. అంగ్‌చుక్ మాట్లాడుతూ.. నక్షత్రాలు నిశ్చలంగా ఉంటే, భూమి పరిభ్రమిస్తూ ఉంటుందని.. వీడియోలో బంధించడానికి చాలా ఇబ్బందులు పడినట్లు పేర్కొన్నారు. భూ భ్రమణం గురించి విద్యార్థులు సులభంగా అర్థం చేసుకోవడానికి ఉపయోగపడేలా వీడియో రూపొందించాలని తనకు వచ్చిన అభ్యర్థన మేరకు ఈ ప్రాజెక్ట్ చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. లద్దాఖ్‌లోని విపరీతమైన శీతల పరిస్థితులు ఉండడం వల్ల వీడియో చిత్రీకరిస్తున్న నాలుగు రాత్రుల్లో పలుమార్లు బ్యాటరీ వైఫల్యాలు, టైమర్ పని చేయకపోవడం వంటి ఎదురుదెబ్బలు తగిలాయని.. కానీ ఎలాగైనా వీడియో రూపొందించాలనే ఆలోచనతో ముందుకువెళ్లానని అన్నారు.

## లారీ ఢీకొట్టిన బస్సులు...

40 మంది ప్రయాణికులకు గాయాలు

జోగులాంబ లారీని బస్సులు ఢీకొట్టడంతో పలువురు ప్రయాణికులకు తీవ్ర గాయాలైన సంఘటన జోగులాంబ గద్వాల జిల్లాలో శనివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే...ఉండల్లి మండలం పుల్లూరు టోల్ ప్లాజా వద్ద లారీ యూటర్న్ తీసుకుంటుండగా హైదరాబాద్ నుంచి కడప వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఢీకొట్టాయి. ఈ ప్రమాదంలో తిరుపతి వెళ్తున్న బస్సు డ్రైవర్ కాళ్లు విరిగాయి. సుమారు 40 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను కర్నూల్‌లోని హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.


## ఏపీ ఊసెత్తని నిర్మలమ్మ బడ్జెట్.



ఎపి దేశమంటే మట్టికాదు.. దేశమంటే మనుష్యులోరు అన్న గురజాడ కవితతో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. అయితే ఏపీకి చెందిన కవి గురజాడ గురించి ప్రస్తావించిన ఆమె.ప్రసంగంలో మాత్రం ఆంధ్రప్రదేశ్ గురించి ప్రస్తావించకపోవడం గమనార్హం. ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న ఏపీ రాష్ట్రం గురించి.. బడ్జెట కేటాయింపుల గురించి ఆమె మాట్లాడలేదు. ముఖ్యంగా ఏపీ రాజధాని గురించి గానీ, ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పోలవరం, విశాఖ ఉక్కుతో సహా ఏ అంశాన్ని గురించి నిర్మలాసీతారమన్ ప్రకటించలేదు. మరోవైపు ఎన్డీయే ప్రభుత్వంలో మరో భాగస్వామ్య పార్టీ జెడియు అధికారంలో ఉన్న బీహార్‌కు మాత్రం నిర్మలమ్మ వరాల జల్లు కురిపించారు. బడ్జెట్‌లో ఎక్కువశాతం బీహార్‌కే కేటాయింపులు జరిగాయి. దీనిపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ కూడా విమర్శించారు.

## నలుగురిలో అననప్పుడు అట్రాసిటీ చట్టం వర్తించదు.

కావాలనే.. అందరి ఎదుటా అవమానించే ఉద్దేశంతో దూషిస్తేనే ఆ చట్టం వర్తిస్తుంది..సర్వోన్నత న్యాయస్థానం స్పష్టీకరణ.



న్యూ ఢిల్లీ
అవమానించే ఉద్దేశంతో అందరి ఎదుటా కులం పేరుతో దూషించనప్పుడు ఎస్సీ, ఎస్టీ వేధింపుల నిరోధక చట్టం కింద కేసు పెట్టడం కుదరదంటూ.. తమిళనాడుకు చెందిన ఒకవ్యక్తిపై దాఖలైన కేసును సుప్రీంకోర్టు శుక్రవారం కొట్టివేసింది. ఆ చట్టంలోని సెక్షన్ 3(1)(ఆర్), సెక్షన్ 3(1)(ఎస్) ప్రకారం.. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన వ్యక్తులను అవమానించడమే లక్ష్యంగా అందరి ముందూ కావాలని దూషిస్తేనే దాన్ని బహిరంగంగా జరిగిన ఘటనగా భావించాలని.. నాలుగు గోడల మధ్య ఒక కార్యాలయంలో జరిగిన ఘటనను ఈ సెక్షన్ల కింద నేరంగా పరిగణించలేమని జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ మాహిసతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. తమిళనాడుకు చెందిన ఓ వ్యక్తి చేసిన అప్పీలుపై ఈ నిర్ణయాన్ని వెలువరించింది. భూమి పట్టాలో పేరు చేర్పుపై తన తండ్రి ఇచ్చిన దరఖాస్తు పరిస్థితి గురించి తెలుసుకునేందుకు ఆ వ్యక్తి 2021 సెప్టెంబరులో స్థానిక రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కార్యాలయానికి వెళ్లారు. వివరాలు అడిగే క్రమంలో వారిద్దరి మధ్య మాటా మాటా పెరిగి తిడితేనే అది వర్తిస్తుంది.

సూర్య
తెలుగు దిన పత్రిక
సోమవారం 03 ఫిబ్రవరి 2025

# గామి, తంగలాన్‌కు అరుదైన గౌరవం







గతేడాదిలో విడుదలైన రెండు దక్షిణాది సినిమాలైన తెలుగులో గామి, తమిళ మూవీ తంగలాన్‌కు మంచి విజయంతో అరుదైన గౌరవాన్ని అందుకున్నాయి. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ రోటర్‌డామ్ 2025కు ఈ రెండు చిత్రాలు అధికారికంగా ఎంపికయ్యాయి. ఈమేరకు అధికారికంగా ఇరు సినిమాల నిర్మాతలు ప్రకటిం చారు. ఈనెల తొమ్మిదోతేదీన జరగనున్న ఈ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ చిత్రాలను ప్రదర్శించను న్నారు. నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న ఈ కార్యక్రమంలో భారత సినిమాలకు చోటు దక్కడంతో నెట్టింటి ఫ్యాన్స్ అభినందనలు తెలుపుతున్నారు. విశ్వక్ సేన్, చాందినీ చౌదరి హీరో హీరోయిన్లుగా విద్యాధర కాగిత దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'గామి'. వి సెల్యూలాయిడ్ సమర్పణలో కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. దాదాపు ఆరేళ్లపాటు షఉటింగ్ చేసి మరీ ఈ చిత్రాన్ని రిలీజ్ చేశారు. ఇందులో విశ్వక్ సేన్ అఘోరాగా నటించడం విశేషం. టాక్ పరంగా పాజిటివ్ వచ్చినప్పటికీ డిఫరెంట్ మూవీస్ ఇష్టపడే ప్రేక్షకులు ఈ కథకు బాగా కనెక్ట్ అయ్యారు. తమిళ స్టార్ హీరో విక్రమ్, దర్శకుడు రంజిత్ కాంబినేషన్‌లో తెరకెక్కిన చిత్రం తంగలాన్. గతేడాదిలో విడుదలైన ఈ చిత్రం భారీ విజయాన్ని అందుకుంది. ఈ చిత్రం ప్రస్తుతం నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతోంది.

# బ్లాక్ కలర్ డ్రస్ లో మైండ్ బ్లాక్ చేస్తోన్న భాగ్యశ్రీ బోర్సే



భాగ్యశ్రీ బోర్సే.. రీసెంట్ డేస్ లో పాపులర్ అయినా బ్యూటీస్ లో ఈ అమ్మడు ఒకరు. ఈ చిన్నదాని తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేదు. ఒక్క తో తన అందంతో మెస్మరైజ్ చేసిందీ బ్యూటీ.ఈ నిరాశపరిచిన. భాగ్యశ్రీ బోర్సే క్రేజ్ మాత్రం పెరిగిపోయింది. రిలీజ్ కంటే ముందే ఈ చిన్నదాని పోస్టర్స్ కు ప్రేక్షకులు ముఖ్యంగా కుర్రాళ్ళు ఫిదా అయ్యారు. ఇక ఇప్పుడు ఈ అమ్మడు వరుస ఆఫర్స్ అందుకుంది.భాగ్యశ్రీ బోర్సే.. రీసెంట్ డేస్ లో పాపులర్ అయినా బ్యూటీస్ లో ఈ అమ్మడు ఒకరు. ఈ చిన్నదాని తెలుగు ప్రేక్షకులకు పెద్దగా పరిచయం అక్కర్లేదు. ఒక్క తో తన అందంతో మెస్మరైజ్ చేసిందీ బ్యూటీ. ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ అయింది. తెలుగులో మోస్ట్ వాంటెడ్ హీరోయిన్‌గా మారిందిమాస్ మహారాజ రవితేజ హీరోగా నటించిన మిస్టర్ బచ్చన్ తో భాగ్యశ్రీ బోర్సే పేరు మారుమ్రోగింది. ఈ రిజల్ట్ ఎలా ఉన్న ఈ అమ్మడికి మాత్రం బాగానే కలిసొచ్చింది. ఈ నిరాశపరిచిన. భాగ్యశ్రీ బోర్సే క్రేజ్ మాత్రం పెరిగిపోయింది.రిలీజ్ కంటే ముందే ఈ చిన్నదాని పోస్టర్స్ కు ప్రేక్షకులు ముఖ్యంగా కుర్రాళ్ళు ఫిదా అయ్యారు. ఇక ఇప్పుడు ఈ అమ్మడు వరుస ఆఫర్స్ అందుకుంది. రీసెంట్ గానే రామ్ పోతినేని ను కమిట్ అయ్యింది. ఈ సైలెంట్ గా షూటింగ్ జరుపుకుంటుంది.ఇదిలా ఉంటే సోషల్ మీడియాలో మాత్రం ఈ ముద్దుగుమ్మా దుమారం రేపుతోంది. తన హాట్ హాట్ ఫొటోలతో హీటు పెంచేస్తుంది. అందాలు ఆరబోస్తూ అమ్మబాబోయ్ అనేలా చేస్తుంది. ఓ వైపు చీరకట్టుతో అందంగా మరో వైపు మోడ్రన్ డ్రస్సుల్లో వయ్యారంగా కవ్విస్తుంది.తాజగా భాగ్యశ్రీ బోర్సే షేర్ చేసిన ఫోటోలు కుర్రాళ్లకు మత్తెక్కిస్తున్నాయి. బ్లాక్ కలర్ డ్రస్ లో మైండ్ బ్లాక్ చేసింది. ఈ అమ్మడి ఫోటోలు నెట్టింట రచ్చ చేస్తున్నాయి. ఈ ఫోటోలకు కుర్రాళ్లకు రొమాంటిక్ కామెంట్స్ చేస్తున్నారు.

# మూవీ రివ్యూ..




సినీ ఇండస్ట్రీలో ఢిఫరెంట్ కాన్సెప్ట్ చిత్రాలకు ప్రేక్షకులు ఆదరిస్తున్నారు. ఈ కోవలో వచ్చిన చిత్రం 'రాచరికం'. విజయ్ శంకర్ హీరోగా వరుణ్ సందేశ్ విలన్ గా నటించిన ఈ సినిమా ఈ శుక్రవారమే ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మరి ఈ సినిమా ఎలా ఉందో మూవీ రివ్యూలో చూద్దాం.

**మూవీ రివ్యూ: రాచరికం**

విజయ్ శంకర్ హీరోగా వరుణ్ సందేశ్ విలన్ గా అప్సరా రాణి లీడ్ రోల్లో యాక్ట్ చేసిన చిత్రం 'రాచరికం'. సురేశ్ లంకలపల్లి దర్శకత్వంలో వహించారు. చిల్ బ్రోస్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్పై ఈశ్వర్ నిర్మించారు. ఈ శుక్రవారం విడుదలైన ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వచ్చింది.


గ్రామీణ పొలిటికల్ నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమా ఆడియన్స్ ను మెప్పించిందా లేదా మన మూవీ రివ్యూలో చూద్దాం..

కథనం, టెక్నికల్ విషయానికొస్తే..
ఈ మధ్యకాలంలో 1980 నేపథ్యంలో పలు చిత్రాలను తెరకెక్కుతున్నాయి. రంగస్థలం నుంచి ఈ తరహా కథలు తెలుగులో ఎక్కువగా వస్తున్నాయి. అప్పటి కాలం అంటే ఫోన్ లు, నెట్ సహా ఇతర సాంకేతిక అంశాలకు దూరంగా సినిమాలను తెరకెక్కించవచ్చు. ఇపుడు మన దర్శక, నిర్మాతలు అలాంటి తరహా గ్రామీణ నేపథ్యంలో ఉన్న రాజకీయాలను తెరపై ఆవిష్కరిస్తున్నారు. ఈ తరహా చిత్రాలకు అప్పట్లో జరిగిన కొన్ని సంఘటనలను ప్రేరణ తీసుకొని తెరకెక్కిస్తున్నారు. ఇపుడు దర్శకుడు సురేశ్ లంకలపల్లి అదే తరహా కాన్సెప్ట్ తో ఈ సినిమాను తెరపై ఆవిష్కరించాడు. గ్రామీణ నేపథ్యంలో రాజకీయాల్లో రాణించాలనుకునే అన్నాచెల్లెలు, మధ్యలో చెల్లి, మరో పార్టీ నాయకుడికి మధ్య లవ్ ఎఫైర్,ఇది తెలిసి హీరోయిన్ కుటుంబ సభ్యులకు కంటగింపుగా ఉండటం. ఆ నేపథ్యంలో హీరోపై ప్రతీకార రాజకీయాలకు పాల్పడటం వంటివి రొటిన్ గా ఉన్నా.. ప్రేక్షకులకు కన్విన్సింగ్ చెప్పే ప్రయత్నం చేసాడు. అప్పటి తెలంగాణ గ్రామీణ నేపథ్యాన్ని తెరపై అద్భుతంగా ఆవిష్కరించాడు. ముఖ్యంగా హీరో, హీరోయిన్స్ మధ్య రొమాన్స్ తో పాటు యాక్షన్ సీన్స్, భావోవద్వేగాలు బాగానే పండాయి. నిర్మాణ విలువలు బాగున్నాయి. బీజీఎం పర్వాలేదు.

నటీనటుల విషయానికొస్తే..
హీరో విజయ్ శంకర్ తన పాత్రలో ఒదిగిపోయాడు. ఇక వరుణ్ సందేశ్ ప్రతినాయకుడిగా పాత్రలో చూడటం కొత్త అయినా.. అందులో ఇరగదీసాడు. శ్రీకాంత్ అయ్యంగార్ ఇలాంటి పాత్రలు ఆయనకు కొట్టిన పిండే. అప్సరా రాణి ఈ సినిమాలో టెర్రిఫిక్ నటన కనబరించింది. రొమాన్స్ సన్నివేశాల్లో అద్భుతంగా ఒదిగిపోయింది. మిగిలిన నటీనటులు తమ పరిధి మేరకు మెప్పించారు.

తారాగణం: విజయ్ శంకర్, వరుణ్ సందేశ్, అప్సరా రాణి, ఈశ్వర్ వసె, జబర్దస్త్ మహేష్, హైపర్ ఆది తదితరులు
సంగీతం: వెంగీ
సినిమాటోగ్రఫీ: ఆర్య సాయి కృష్ణ
ఎడిటర్: జానకి రామ్

# 35 మిలియన్ల వ్యూస్‌తో ట్రెండింగ్‌లో 'ఛావా' సాంగ్





రష్మిక మందన్న- విక్కీ కౌశల్ కాంబినేషన్‌లో రానున్న హిస్టారికల్ మూవీ 'ఛావా'. దినేష్ విజన్ నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 14న రిలీజ్ కానుంది. ఈ చిత్రానికి సంగీతం ఏఆర్ రెహమాన్ అందించారు. ఈ చిత్రంలో శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్ నటించగా, శంభాజీ మహారాజ్ భార్య మహారాణి ఏసుబాయి పాత్రలో రష్మికా మందన్నా నటించారు. తాజాగా ఈ చిత్రం నుంచి విడుదలైన సాంగ్ యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతుంది. సుమారు 35 మిలియన్ల వ్యూస్‌తో నెట్టింట వైరల్ అవుతుంది.

# ఓహెూ రత్తమ్మ.. నాగ రత్తమ్మ..' అంటూ విశ్వక్ చిందులు




మాస్ కా దాస్ విశ్వక్ సేన్ హీరోగా నటిస్తున్న చిత్రం 'లైలా'. రామ్ నారాయణ్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాను సాహు గారపాటి నిర్మిస్తున్నారు. చిత్రీకరణ తుది దశలో ఉన్న ఈ సినిమా ఫిబ్రవరి 14న థియేటర్లలోకి రానుంది. ఇప్పటికే టీజర్‌తోఇక తాజాగా మూడో పాటను రిలీజ్ చేశారు. 'ఓహెూ రత్తమ్మ.. నాగ రత్తమ్మ..' అంటూ సాగే ఈ పాటను పెంచల్ దాస్, మధుప్రియ పాడారు. ప్రస్తుతం ఈ పాట యూట్యూబ్‌లో దూసుకుపోతుంది. ఇదిలా ఉంటే.. శుక్రవారం ఉదయం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో తిరుమల శ్రీవారిని విశ్వక్ దర్శించుకున్నారు.

# దుల్కర్ సల్మాన్ సరసన పూజా హెగ్డే ?



స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ఇటీవలే లక్కీ భాస్కర్ తో భారీ విజయాన్ని అందుకున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ వెంకీ అట్లూరి దర్శకత్వం వహించిన ఈ లో మీనాక్షి చౌదరి కథానాయికగా నటించింది.ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మంచి వసూళ్లు రాబట్టింది. గతేడాది దీపావళి కానుకగా అక్టోబర్ 31న థియేటర్లలో విడుదలైన ఈ కు జీవీ ప్రకాష్ సంగీతం అందించారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. ఈ పాన్ ఇండియాలో సూపర్ డూపర్ హిట్ అయింది. 2012లో విడుదలైన 'సెకండ్ షో' చిత్రంతో దుల్కర్ తన నట జీవితాన్ని ప్రారంభించాడు. ఆ తర్వాత విడుదలైన 'ఉస్తాద్ హెూటల్' అభిమానుల మదిలో చెరగని స్థానాన్ని సంపాదించుకుంది.మలయాళం, తమిళంలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించాడు దుల్కర్ సల్మాన్. ల కోసం బరువు పెరగడం, తగ్గడం వంటి పెద్ద మేనేజ్‌మెంట్ లేకుండా ల్లో నటించినా.. తన సహజమైన నటనతో దుల్కర్ అభిమానుల గుండెల్లో స్థానం సంపాదించుకున్నాడు. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ మరోసారి టాలీవుడ్ దర్శకుడితో మరో చేయబోతున్నాడు. దుల్కర్ సల్మాన్ మళ్లీ తెలుగులో డెబ్యూ డైరెక్టర్ రవి దర్శకత్వంలో ఓ లో నటించబోతున్నాడని, ఈ చిత్రాన్ని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్ నిర్మించబోతున్నారని టాక్ నడుస్తుంది.అయితే ఈ లో దుల్కర్ సల్మాన్ సరసన టాలీవుడ్ హీరోయిన్ పూజా హెగ్డే నటించనుందనే టాక్ నడుస్తుంది. చాలా కాలంగా తెలుగు లకు దూరంగా ఉన్న పూజా.. ఇప్పుడు మళ్లీ సెకండ్ ఇన్నింగ్స్ స్టార్ట్ చేసింది. ఇప్పుడే కొత్త లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తుంది.

Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com